జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

**నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?**

మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన న్యూస్ ఈజ్ రైట్

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది

అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:

సెల్ : 8886022523, 9000621111,9848725373

సంపుటి 16 సంచిక 82 విశాఖపట్నం | మంగళవారం 14 నవంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

## ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక యాప్ ద్వారా..

# కులగణన



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక సమీకరణాలు, కులాలవారీగా ప్రజల లెక్క తేల్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పేదలు, అట్టడుగు వర్గాల ప్రజలను పైకి తీసుకురావడమే టార్గెట్‌గా పెట్టుకుంది. అందుకే సమగ్ర కులగణన అంటుంది ఏపీ సర్కార్. 92 ఏళ్ల తర్వాత చేపడుతున్న కులగణనతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కులాల లెక్క తేలుస్తామంటుంది. రాష్ట్రంలో సమగ్ర కులగణనకు ఇటీవల కేబినెట్ ఆమోదముద్ర వేసింది. స్వాతంత్రం రాకముందు ప్రతి పదేళ్లకోసారి కులగణన జరిగేది. 1911, 1921, 1931లోనూ కులగణన జరిగింది. 1941లో కూడా కులగణన ప్రారంభించినప్పటికీ ప్రపంచయుద్ధం కారణంగా మధ్యలోనే నిలిచిపోయింది. దీంతో 1931లో జరిగిన కులగణన చివరిది. అయితే ఏ కులం ఎంతమంది ఉన్నారనేది నోటిమాటగా చెప్పుకోవడం తప్ప సరైన గణాంకాలు ప్రస్తుతం ప్రభుత్వం వద్ద లేవు. దేశంలో ఇటీవల బిహార్ ప్రభుత్వం కులగణన చేపట్టింది. ఏపీలో కూడా సమగ్ర కులగణన ద్వారా పేదలు, అట్టడుగు, బలహీన వర్గాల ఉపాధి, ఆదాయం, విద్య, ఇలా అన్ని రంగాల్లో వారి స్థితిగతులను అంచనా వేసేలా సర్వే చేపట్టనుంది ప్రభుత్వం. ఇప్పటికే సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేలా ప్రభుత్వం ముందుకెళ్తుంది. తాజాగా సమగ్ర కులగణన ద్వారా మరింత పటిష్టంగా పథకాలు అమలుచేస్తామని చెప్పుకొస్తుంది సర్కార్. సమగ్ర కులగణన కోసం ఎనిమిది నెలలుగా ప్రభుత్వం అధ్యయనం చేసింది. దీనికోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ప్రణాళిక, సచివాలయాల శాఖల ముఖ్యకార్యదర్శులతో కమిటీ వేసింది ప్రభుత్వం. (మిగతా 2లో..)

## ఈ నెల 15న వరికపూడిసెల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్న సీఎం జగన్



అమరావతి: ఈ నెల 15న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పల్నాడు జిల్లాలోని మాచర్లలో పర్యటించనున్నారు. వరికపూడిసెల ప్రాజెక్టుకు సీఎం జగన్ శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9.45 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి సీఎం బయలుదేరనున్నారు. మాచర్ల చెన్నకేశవ కాలనీ సభాస్థలి వద్ద వరికపూడిసెల ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొనను న్నారు. మాచర్ల నియోజకవర్గంలో వరికపూడిసెల ప్రాజెక్టు పనులకు ఈ పర్యటనలో శ్రీకారం చుట్టనున్నారు. ఈ తరుణంలో మాచర్లలోని రాయవరం జంక్షన్ లో భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేస్తున్నారు అధికారులు. సభలో ప్రసంగించిన అనంతరం మధ్యాహ్నం తాడేపల్లికి తిరుగు ప్రయాణం కానున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. ఆంధ్రప్రదేశ్ రైతులకు అదిరిపోయే శుభవార్త చెప్పారు. కరువు మండలాల ప్రకటనకు, పంటల బీమాకు ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు అధికారిక ప్రకటన చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నూట మూడు మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడంపై రైతులు, ప్రతిపక్షాల నుంచి నిరసన వ్యక్తమైన సంగతి తెలిసిందే. అయితే ఈ అంశంపై సీఎం జగన్ తాజాగా స్పందించారు. అర్హులైన రైతులందరికీ పంటల బీమా వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు.

## టీడీపీ-జనసేన ఉమ్మడి

# మినీ మేనిఫెస్టో విడుదల




అమరావతి: టీడీపీ-జనసేన కూటమిలో భాగంగా ఎన్నికల సన్నద్ధతలో కీలక పాత్ర పోషించే మినీ మేనిఫెస్టోని ఇరు పార్టీలు ఇవాళ ప్రకటించాయి. 11 అంశాలతో కూడిన ఈ మేనిఫెస్టో ప్రజాకర్షకంగా ఉంది. వాటిల్లో టీడీపీ ప్రతిపాదించిన 6 పథకాలకుతోడు జనసేన సూచించిన 5 పథకాలను మేనిఫెస్టోలో చేర్చారు. మాజీ మంత్రి, టీడీపీ నేత యనమల రామకృష్ణుడు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా స్టార్టప్ సంస్థల ఏర్పాటుకు రూ. 10లక్షల వరకూ రాయితీ, ఆక్వా, ఉద్యాన, పాడి రైతులకు ప్రోత్సాహకాలు, అమరావతే రాజధానిగా కొనసాగింపు, పేదలకు ఉచిత ఇసుక, కార్మిక సంక్షేమం వంటివి కొత్తగా మినీ మేనిఫెస్టోలో చేర్చారు. దీనిని సూపర్ సిక్స్‌గా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. "11 అంశాలతో మినీ మేనిఫెస్టో రూపొందించాం. ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పనపై ప్రాథమికంగా చర్చించాం. ఇప్పటికే టీడీపీ సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టోపై ప్రజల్లోకి వెళ్తోంది. రాష్ట్రంలో చాలా సమస్యలున్నాయి. వాటిని సీఎం జగన్ పరిష్కరించట్లేదు. ఆ సమస్యల్ని పరిష్కరించేందుకు ఉమ్మడి కార్యచరణ రూపొందిస్తాం. తుది మేనిఫెస్టో విడుదల చేసే ముందు వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో చర్చిస్తాం. ఈ మీటింగ్ విశేషాలను పార్టీల అధినేతల దృష్టికి తీసుకెళ్తాం. సౌభాగ్యవదం పేరుతో యువత వ్యాపారాలు చేసుకునేందుకు ఆర్థిక సాయం అందించే అంశాన్ని జనసేన ప్రతిపాదించింది. సంపన్న ఆంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్రాభివృద్ధికి పెద్ద పీట వేసేలా ప్రణాళికలు రచించాం. (మిగతా 2లో..)

## ఢిల్లీలో మళ్లీ తీవ్రతరమైన వాయు కాలుష్యం



న్యూఢిల్లీ : దీపావళి వేడుకల తర్వాత ఢిల్లీలో వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. అదుపుతప్పి బాణాసంచా పేల్చడంతో పరిస్థితి మళ్లీ అధ్వానంగా మారింది. సోమవారం తెల్లవారుజామున పలు చోట్ల దట్టమైన పొగలు అలుముకున్నాయి. గాలి నాణ్యత సూచిక చాలా చోట్ల 500 కంటే ఎక్కువగా ఉంది. అప్పుడప్పుడు వర్షాలు , గాలుల కారణంగా ఆదివారం ఢిల్లీలో గాలి నాణ్యత పెరిగింది. ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ ఏజెన్సీ ప్రకారం, మునుపటి రోజు సగటు గాలి నాణ్యత సూచిక 218. అయితే వేడుకల్లో భాగంగా విస్తృతంగా క్రాకర్లు పేల్చడంతో పొగలు రావడంతో పరిస్థితి మళ్లీ అధ్వాన్నంగా మారింది. కొన్ని చోట్ల ఎకెఐ 900 దాటింది. ఎక్యూఐ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 910, లజ్‌పత్ నగర్‌లో 959 , కరోల్ బాగ్‌లో 779గా ఉంది.

## అల్ -షిఫా ఆస్పత్రిలో పెరుగుతున్న మృతుల సంఖ్య..




గాజా : గాజాలోని అల్‌–షిఫా ఆస్పత్రిలో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఆరుగురు నవజాత శిశువులు, తొమ్మిది మంది రోగులు మరణించినట్లు గాజాస్ట్రిప్‌లోని డిప్యూటీ హెల్త్ మినిస్టర్ యూసెఫ్ అబు రిష్ సోమవారం తెలిపారు. గాజా ఆస్పత్రులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ బాంబు దాడులు కొనసాగిస్తుండటంతో అనేక ఆస్పత్రుల్లో ఇంధన నిల్వలు హరించుకుపోయాయని, పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారిందని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇద్దరు నవజాత శిశువులు సహా ఓ రోగి మరణించారని, ఇంక్యుబేటర్‌లో ఇంకా 45 మంది శిశువులు ఉన్నట్లు ప్రకటించింది. ఆస్పత్రి నుండి చిన్నారులను, ఇతరులను ఆస్పత్రి నుండి ఖాళీ చేయించేందుకు సహకరిస్తున్నామన్న ఇజ్రాయిల్ ఆరోపణలను ఆరోగ్య నిపుణులు తిరస్కరించారు. కరెంటు లేకపోవడంతో ఇంక్యుబేటర్లు పనిచేయడం లేదని, కీలక సామగ్రి కొరత ఏర్పడుతున్నా.. ఇజ్రాయిల్ దళాలు ఆస్పత్రి వెలుపల యుద్ధం కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు.

## అశ్రునయనాల మధ్య ముగిసిన చంద్రమోహన్ అంత్యక్రియలు




హైదరాబాద్: సీనియర్ నటుడు చంద్రమోహన్ అంత్యక్రియలు ముగిశాయి. చంద్రమోహన్ తీవ్ర అనారోగ్యం కారణంగా నవంబరు 11న కన్నుమూశారు. అమెరికాలో ఉన్న పెద్ద కుమార్తె ఆదివారం రాత్రి హైదరాబాద్ చేరుకున్న నేపథ్యంలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ ఉదయం హైదరాబాద్ ఫిలింనగర్ లోని ఆయన నివాసం నుంచి పంజాగుట్ట శ్మశానవాటిక వరకు అంతిమయాత్ర జరిగింది. అశ్రునయనాల మధ్య ఆయన అంతిమ సంస్కారాలు ముగిశాయి. చంద్రమోహన్ సోదరుడు దుర్గాప్రసాద్ అంతిమ సంస్కారాలు జరిపారు. చంద్రమోహన్ భౌతికకాయానికి పలువురు సినీ ప్రముఖులు కడసారి నివాళులు అర్పించారు. చంద్రమోహన్ కు గతంలో బైపాస్ సర్జరీ జరిగింది. హృద్రోగంతో పాటు కిడ్నీ సంబంధ సమస్య కూడా తలెత్తడంతో ఆయన కోలుకోలేకపోయారు. శనివారం నాడు తన నివాసంలో సొమ్మసిల్లి పడిపోయిన ఆయనను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు.

## కొరడా ఝులిపించిన లీగల్ మెట్రాలజీ..






విజయవాడ, : నిబంధనలు అతిక్రమించి వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్న వారిపై లీగల్ మెట్రాలజి అధికారులు కొరడా ఝులిపించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించిన అధికారులు.. అక్రమార్కులపై పెద్ద ఎత్తున కేసులు నమోదు చేశారు. లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఎ.కృష్ణ చైతన్య నేతృత్వంలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలోని పలు బంగారు దుకాణాలు, స్వీట్ల దుకాణాలు, దీపావళి టపాసుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. దీపావళి సందర్భంగా గత మూడు రోజులుగా అధికారులు ఈ తనిఖీలు విస్తృతంగా నిర్వహించారు. ఇందులో ప్యాకేజీ కమ్యూనిటీ రూల్స్ ఉల్లంఘించిన వ్యాపారాలను గుర్తించి 41 కేసులను నమోదు చేశారు. వీటిలో 8 బంగారు షాపులు, 30 దీపావళి టపాసుల దుకాణాలపై, 3 స్వీట్ షాపులపై కేసులను నమోదు చేశారు. ఎక్కడైనా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారం నిర్వహిస్తే వినియోగదారులు ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ 1967కు చేయవచ్చని డిప్యూటీ కంట్రోల్లో లీగల్ మెట్రాలజీ ఏ కృష్ణ చైతన్య ఈ సందర్భంగా తెలిపారు. ఇందులో ప్యాకేజీ కమ్యూనిటీ నిబంధనలను ఉల్లంఘించిన వ్యాపారాలను గుర్తించి 1 కేసులు నమోదు చేశారు. ఇందులో 8 బంగారు దుకాణాలు, 30 దీపావళి టపాసుల దుకాణాలు, 3 స్వీట్ షాపులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఎ కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వ్యాపారం నిర్వహిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. నందిగామ లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ యు భాను ప్రసాద్, గుడివాడ అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ రాజేంద్ర ప్రసాద్, విజయవాడ అసిస్టెంట్ కంట్రోలర్ డి కుమారి, విజయవాడ సర్కిల్ వన్ ఇన్‌స్పెక్టర్ మునిరాజా, విజయవాడ సర్కిల్ టూ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, మచిలీపట్నం ఇన్‌స్పెక్టర్ ఎస్ఎస్ రావు, గుడివాడ ఇన్‌స్పెక్టర్ కె నంగామ ప్రకాష్ రావు, ఈ దాడుల్లో పాల్గొన్నారు.

**స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్**

SNEHA MACS | SNEHA CLUB — PAY BACK TO SOCIETY

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

**BENEFITS**

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

**Schedule of Interest Rates on Fixed & R.D.Accounts**

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 9.25% | 9.75 % |

**Money Multiplier Scheme**
Your valuable money is Double in **7 Years**
Minimum 10,000/- and above

**SPS**
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/-* |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## ఆశ్రమానికి వచ్చే విద్యార్థులకు ఉద్యోగాల పేరిట టోకరా..

### కేంద్ర మంత్రి పీఏ అంటూ ఘరానా మోసం!



కటక్, నవంబర్ 13: ఓ ఆశ్రమానికి భక్తుడిగా వెళ్తూ, అక్కడ అందరికీ తనను తాను కేంద్ర మంత్రి పీఏగా, మాజీ మంత్రి రఘునాథ్ మొహంతి మేనల్లుడుగా పరిచయం చేసుకుని ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేశాడో ప్రబుద్ధుడు. అదీ అన్నీ కేంద్ర ప్రభుత్వ సంస్థలు కావడంతో ఎగబడి మరీ 60 లక్షల వరకు డబ్బులు ఇచ్చిన వాళ్ళు లబోదిబో మంటూ పోలీసులను ఆశ్రయించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు అయిన ఇండియన్ రైల్వేస్ అండ్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ – ఐఓసీఎల్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పలువురి యువకులను 60 లక్షలకు పైగా మోసం చేసిన వ్యక్తిని కటక్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే..ఒడిస్సాలోని బాలాసోర్ జిల్లాలోని బలియాపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బలరామ్ నగర్ అనే గ్రామం ఉంది. ఆ గ్రామానికి చెందిన సంతోష్ మహూరి అలియాస్ సంతోష్ మొహంతి ఈ మోసాలకు పాల్పడ్డట్టు గుర్తించారు. బరంగా పరిధిలోని త్రిసూలియాలో పరిధిలోని బ్రాహ్మణిగావ్ కు చెందిన నరేంద్ర సింగ్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి అరెస్టు చేసినట్లు పోలీసులు వివరించారు.

చింతామణి పరిదా ఆశ్రమ భక్తుడిగా..

నరేంద్ర సింగ్ ఫిర్యాదు లో వెల్లడించిన వివరాల ప్రకారం.. సంతోష్ మహూరి త్రిసూలియా గ్రామం లోని దర్ఘాపట్న హనుమాన్ బాబా – చింతామణి పరిదా ఆశ్రమానికి నివాసానికి తరచూ వెళ్లేవాడు. అక్కడ అందరికీ సంతోష్ తనను తాను కేంద్ర విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పీఏగా, మాజీ మంత్రి రఘునాథ్ మొహంతి మేనల్లుడుగా పరిచయం చేసుకున్నాడు. కేంద్ర విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పీఏగా, మాజీ మంత్రి రఘునాథ్ మొహంతి మేనల్లుడుగా పరిచయం చేసుకోవడం తో అందరూ సంతోష్ మోహూరి తో పరిచయం కోసం ఎగబడ్డారు. అదే క్రమంలో ఏప్రిల్లో తన కొడుకు, బంధువులకు ఇండియన్ రైల్వే, ఐఓసీఎల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని హనుమాన్ బాబాకు సంతోష్ చెప్పాడు. దీంతో హనుమాన్ బాబా తన సన్నిహితులను కూడా సంతోష్ కు పరిచయం చేసి ఉద్యోగాల గురించి వారందరికీ వివరించాడు. అదే సమయంలో సంతోష్ ను అందరూ నమ్మడం, ఆయన ఉద్దేశ్యాన్ని ఎవరూ అనుమానించకపోవడం తో పలువురు అనేక లావాదేవీల ద్వారా సంతోష్ అకౌంట్ కు 60 లక్షల రూపాయలను బదిలీ చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక యాప్ ద్వారా.. కులగణన

(మొదటి పేజీ తరువాయి)

ఆరుగురు అధికారుల కమిటీ దేశంలో కులగణన చేపట్టిన రాష్ట్రాల్లో పర్యటించింది. అక్కడ న్యాయపరంగా వస్తున్న ఇబ్బందులను కూడా పరిశీలించింది. కులగణన ఎలా చేపట్టాలి. ఎలాంటి డేటా తీసుకోవాలి వంటి అంశాలతో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. దీని ప్రకారం రాష్ట్రంలో ఉన్న సుమారు కోటీ 60 లక్షల కుటుంబాలను సర్వే చేయనుంది ప్రభుత్వం. గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ఇంటింటికీ వెళ్లి సమాచారం సేకరించనుంది. ఎప్పుడెప్పుడు ఏం చేయలన్నదానిపై విధివిధానాలు జారీ చేసింది ప్రభుత్వం.

ప్రత్యేక యాప్ ద్వారా వారంలోనే కులగణన..

రాష్ట్రంలో చేపట్టనున్న సమగ్ర కుల గణన కు సంబందించిన విధివిధానాలను సాంఘిక సంక్షేమ శాఖ విడుదల చేసింది. ఎప్పుడెప్పుడు ఎలాంటి కార్యక్రమాలు చేయాలి. రీజినల్ మీటింగ్‌లు, కుల సంఘాలతో మీటింగ్‌లు ఎప్పుడు నిర్వహించాలి. పైలెట్ ప్రాజెక్టుపై పూర్తి షెడ్యూల్ ఇచ్చారు. కులగణన ప్రక్రియ మొత్తం గ్రామ, వార్డు వాలంటీర్లు–సచివాలయ సిబ్బంది ద్వారా జరగనుంది. దీనికోసం ప్రత్యేకంగా యాప్ కూడా తీసుకొచ్చారు. ఇంటింటికీ వెళ్లి తీసుకునే సమాచారం యాప్‌లోనే డిజిటల్ విధానంలో అప్ లోడ్ చేయాలి.

గైడ్ లైన్స్ ఇవే..

సచివాలయ శాఖ నోడల్ ఏజెన్సీగా ఉంటుంది.

ఒకే విడతలో కులగణన పూర్తి చేయాలి.

నవంబర్ 27 లోగా సర్వే పూర్తి చేయాలి.

ఎక్కడైనా మిగిలిపోయిన ఇళ్లు ఉంటే డిసెంబర్ 10వ తేదీకి పూర్తి చేయాలి.

ఇంటింటికి వెళ్ళినప్పుడు ఆధారాల కోసం ఎలాంటి సర్టిఫికెట్లు అడగకూడదు.

ప్రతి వ్యక్తి పేరు, వయసు, లింగం, భూమి(వ్యవసాయ–వ్యవసాయేతర), ఇంట్లోని పశువులు, వృత్తి, అన్నిరకాలుగా వచ్చే ఆదాయం, కులం, ఉపకులం, మతం, విద్యార్హత, నివాసం ఉండే ఇల్లు, మంచినీటి సదుపాయం, టాయిలెట్లు, గ్యాస్ ఉందా లేదా అనే వివరాలు సేకరిస్తారు.

ఈ నెల 16 లోగా 5 సచివాలయాల్లో పైలెట్ సర్వే పూర్తి చేయాలి.

ఈ నెల 15 లేదా 16 తేదీల్లో జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాలు.

మేధావులు, నిపుణులు, కుల సంఘాలతో ఈ నెల 17 న రాజమండ్రి, కర్నూలు.. 20 న విశాఖపట్నం,విజయవాడ.. 24వ తేదీన తిరుపతిలో రీజినల్ సమావేశాల నిర్వహణ.

## టీడీపీ-జనసేన ఉమ్మడి

# మినీ మేనిఫెస్టో విడుదల

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన చేస్తాం. అసమానతలు తొలిగి ఆర్థిక వ్యవస్థ బాగుపడేలా ప్రణాళికలు చేస్తున్నాం." అని అన్నారు. ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ సభ్యుడు ముత్తా శశిధర్ మాట్లాడుతూ... "జనసేన వైపు నుంచి ఆరు ప్రతిపాదనలు పెట్టాం. యువతకు, మహిళలకు పవన్ కొన్ని హామీలిచ్చారు. అలాగే వివిధ వర్గాలకు వారాహి యాత్రలో పవన్ హామీలిచ్చారు. మేం ప్రతిపాదించిన కొన్ని అంశాలు టీడీపీ ప్రతిపాదించిన అంశాల్లోనూ ఉన్నాయి" అని పేర్కొన్నారు.

కమిటీ ఏర్పాటు చేసిన పవన్..

జనసేన – తెలుగుదేశం పార్టీల మధ్య నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే సమావేశాలు, ఉమ్మడి కార్యక్రమాల నిర్వహణకు జనసేన పక్షాన పవన్ కళ్యాణ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఉభయ పక్షాల సమావేశాలు, ఉమ్మడి కార్యక్రమాల నిర్వహణను– 'పాయింట్ ఆఫ్ కాంటాక్ట్' గా నియమితులైన వారు సమన్వయపరచాలని ఆయన సూచించారు. క్షేత్ర స్థాయిలో చేపట్టే కార్యక్రమాలను ఉమ్మడిగా ముందుకు తీసుకువెళ్లడంపై చర్చించారు. ఇరు పక్షాల నేతలు నియోజకవర్గ ఆత్మీయ సమావేశాలలో శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

17వ తేదీ నుంచి నియోజకవర్గ స్థాయిలో జరగబోయే ఇంటింటికీ కార్యక్రమం విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. భవిష్యత్తుకు గ్యారంటీ, ఓటర్ లిస్ట్ పరిశీలన తదితర అంశాలను విజయవంతం చేసే విధంగా కార్యాచరణ రూపొందించామన్నారు.

## ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటాం

మదనపల్లెప్రజాపాలన ప్రతినిధి :ఎస్సీ వర్గీకరణ జరిగితే అన్నదమ్ముల్లా ఉన్న ఎస్సీలు విడిపోయే ప్రమాదమున్న నేపథ్యంలో దీనిని అడ్డుకుంటామని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శనం స్పష్టం చేశారు. నేడు మదనపల్లె పట్టణంలోని మాలమహానాడు కార్యాలయం నందు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు చంద్రయ్య, గుండా మనోహర్, మల్లెల మోహన్, లక్ష్మీపతి, జీవన్, మోహన్, రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యమలా సుదర్శనం మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఎస్సీ రిజర్వేషన్లను తూట్లు పొడిచి, అన్నదమ్ముల్లా ఉన్న తమ మధ్య చిచ్చు పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణకు ప్రధాని నరేంద్ర మోడీ మద్దతు తెలిపితే ఆ పార్టీని కాలగర్భంలో కలిపేస్తామని హెచ్చరించారు.

## కూటమి నుండి బయిటకు వస్తున్న ఆర్ ఎల్డీ

లక్నో, నవంబర్ 12, :వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు అప్పుడే సన్నద్ధమవుతున్నాయి. ఇప్పటి నుంచే తమదైన వ్యూహాలు రచిస్తున్నట్లు కనిపిస్తోంది. అదే క్రమంలో రాష్ట్రీయ లోక్‌దళ్ కూడా ఉత్తరప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికలకు సన్నాహాలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే 12 స్థానాల్లో తన పట్టును పటిష్టం చేసుకుంటుంది . వాస్తవానికి డిసెంబర్ 5న లక్నోలో రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ క్రియాశీలక నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి పార్టీ అధ్యక్షుడు జయంత్ చౌదరి అధ్యక్షత వహిస్తారు.ప్రస్తుతం దేశంలోని ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీల మధ్య సెమీ ఫైనల్‌లా కనిపిస్తోంది. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమిని ఓడించేందుకు ఏర్పాటైన విపక్షాల భారత కూటమిలో మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలు జరుగుతున్న సమయంలో సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రస్తుతం ఆర్‌ఎల్‌డి లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమై ఉత్తరప్రదేశ్‌లోని 12 స్థానాల్లో పోటీ చేయాలని యోచిస్తోంది.ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం డిసెంబర్ 5న లక్నోలో పార్టీ అగ్రనేతల సమావేశాన్ని రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు రామశిష్ రాయ్ పిలిచారు. పార్టీ ఎంపీలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రాంతీయ, డివిజన్, సెల్‌ల రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎల్‌డి ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమయంలో, పార్టీ ఇండియా కూటమితో తన సీట్ల పంపిణీకి సంబంధించి వ్యూహం చేస్తుంది.ఉత్తరప్రదేశ్‌లోని దాదాపు 12 స్థానాల్లో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు రామశిష్ రాయ్ యోచిస్తున్నారు. ఈ స్థానాల్లో తమ పార్టీకి మంచి పట్టు ఉందని అంటున్నారు. రామశిష్ రాయ్ ప్రకారం, తూర్పు ఉత్తరప్రదేశ్ మరియు పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా స్థానాలపై తమ పార్టీకి మంచి పట్టు ఉంది. భారత్ కూటమితో పాటు ఎన్డీయే కూటమికి ఆయన చాలా గట్టి పోటీ ఇవ్వగలరని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## పవర్ ప్లేలో ఇండియా రికార్డు



బెంగళూరు, నవంబర్ 12, :ఆదివారం బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో నెదర్లాండ్స్‌తో జరుగుతోన్న మ్యాచ్‌లో టీమిండియా రికార్డుల వర్షం కురిపిస్తోంది. ఈ మ్యాచ్‌లో భారత్ వన్డే ప్రపంచ కప్‌లలో తన ఉమ్మడి రెండవ అత్యధిక పవర్‌ప్లే స్కోర్‌ను నమోదు చేసింది.ఇది అన్ని రాఆఎలలో పవర్‌ప్లేలో టీమిండియా ఉమ్మడి–మూడవ అత్యధిక స్కోరుగా నిలిచింది. రాఆఎ ప్రపంచ కప్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు భారత్ అత్యుత్తమ పవర్‌ప్లే స్కోరు ఈ టోర్నమెంట్‌లో ముందుగా ఢిల్లీలో ఆఫ్ఘనిస్తాన్‌పై వచ్చింది. అయితే 2012లో హోబర్ట్‌లో శ్రీలంకతో జరిగిన వన్డేలో మొదటి 10 ఓవర్లలో భారత్ తన అత్యుత్తమ స్కోరు రెండు వికెట్లకు 97 పరుగులు చేసింది.ఈ మ్యాచ్‌లో తొలి 10 ఓవర్లలో భారత్ వికెట్ నష్టపోకుండా 91 పరుగులు చేసింది. ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభమాన్ గిల్ డచ్ బౌలర్లను ఈజీగా ఎదుర్కొన్నారు. గిల్ 29 బంతుల్లో 49 పరుగులు చేసి, భాగస్వామ్యంలో అగ్రగామిగా ఉండగా, బ్యాటింగ్ పవర్‌ప్లేలో రోహిత్ 37 బంతుల్లో 44 పరుగులతో నిలిచాడు.

ఆసక్తికరంగా, ప్రపంచ కప్‌లో భారత్ మొదటి ఐదు అతిపెద్ద పవర్‌ప్లే మొత్తాలు అన్నీ స్వదేశంలోనే వచ్చాయి. వాటిలో రెండు 2011లో వచ్చాయి. చివరిసారి భారత్ ప్రపంచ కప్‌నకు ఆతిథ్యం ఇచ్చింది. మొదటి ఐదు స్థానాల్లో మూడు స్కోర్లు ఈ ఎడిషన్‌లోనే నమోదు అయ్యాయి. రాఆఎ ప్రపంచ కప్ చరిత్రలో టీమిండియా అత్యధిక పవర్‌ప్లే స్కోర్లు ఇవే..

2023లో ఢిల్లీలో 94/0 ఆఫ్ఘనిస్తాన్

2023లో 91/0 నెదర్లాండ్స్

2023లో కోల్‌కతాలో 91/1 దక్షిణాఫ్రికా

2011లో నాగ్‌పూర్‌లో 87/0 సౌతాఫ్రికా

2011లో ఢిల్లీలో 82/3 నెదర్లాండ్స్

రాఆఎలలో టీమిండియా అత్యధిక పవర్‌ప్లే స్కోర్లు ఇవే..

2012లో హోబర్ట్‌లో 97/2 శ్రీలంక

2023లో ఢిల్లీలో 94/0 ఆఫ్ఘనిస్తాన్

2023లో 91/0 నెదర్లాండ్స్

2021లో కొలంబోలో 91/1 శ్రీలంక

2023లో కోల్‌కతాలో 91/1 దక్షిణాఫ్రికా

2011లో నాగ్‌పూర్‌లో 87/0 సౌతాఫ్రికా.

## మహిళల అకౌంట్లలోకి 15 వేలు



రాయ్ పూర్, నవంబర్12, :ఎన్నికల ముందు ఛత్తీస్‌గఢ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం సంచలన ప్రకటన చేసింది. రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం అందిస్తామని వెల్లడించింది. ఇప్పటికే ఓ విడత పోలింగ్ పూర్తి కాగా నవంబర్ 17వ తేదీన రెండో దశ పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలోనే ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ భగేల్ ఈ ప్రకటన చేశారు. ఇటీవలే బీజేపీ ఛత్తీస్‌గఢ్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే వివాహిత మహిళలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని ఆ మేనిఫెస్టోలో ప్రస్తావించింది. ఈ క్రమంలోనే భూపేశ్ ఈ ప్రకటన చేశారు. దీపావళి సందర్భంగా ఈ శుభవార్త చెప్పారు. "దీపావళి పండుగ సందర్భంగా ఓ కీలక నిర్ణయం తీసుకున్నాం. మహిళల సాధికారత కోసం ఆ లక్ష్మి దేవి కటాక్షంతో కొత్త హామీ ఇస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చాక ఏటా మహిళలకు రూ.15వేల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించుకున్నాం. ఈ నగదు నేరుగా వాళ్ల ఖాతాల్లోకే వెళ్తుంది. ఛత్తీస్‌గఢ్ గృహ లక్ష్మి యోజన పథకం కింద ఈ సాయం అందిస్తాం" ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. నవంబర్ 7వ తేదీన 20 స్థానాలకు పోలింగ్ జరిగింది. మిగిలిన 70 నియోజకవర్గాలకు నవంబర్ 17న ఎన్నికలు జరగనున్నాయి. త్వరలో ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాలలో ఛత్తీస్‌గఢ్ ఒకటి. ఛత్తీస్‌గఢ్‌లో అధికార కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోటీ ఉండనుంది. అయితే కాంగ్రెస్ స్వల్ప మెజార్టీతో మరోసారి అధికారంలోకి రానుంది. కానీ కాంగ్రెస్ సీట్లు కోల్పోగా, బీజేపీ బలోపేతం కానుందని తాజా సర్వేలో తేలింది. ఛత్తీస్ గఢ్ అసెంబ్లీ ఎన్నికలపై లో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఛత్తీస్‌గఢ్‌లో మొత్తంగా 90 అసెంబ్లీ స్థానాలుడగా.. ఇందులో అధికార కాంగ్రెస్‌కి 45– 51 సీట్లు రాగా, ప్రతిపక్ష బీజేపీకి 36 నుంచి గరిష్టంగా 42 స్థానాలు వస్తాయని తాజా ఒపీనియన్ పోల్ వెల్లడించింది. మ్యాజిక్ ఫిగర్ 46 సీట్లు అంటే.. ఛత్తీస్ గఢ్ ల మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ఛాన్స్ ఉందని సర్వే చెబుతోంది. సెంట్రల్ ఛత్తీస్ గఢ్ లో 64 అసెంబ్లీ స్థానాలుండగా.. ఈ రీజియన్ లో కాంగ్రెస్ హవా కొనసాగనుంది. అధికార కాంగ్రెస్ కు 34–38 సీట్లు, 45.6శాతం ఓట్లు పోల్ కానున్నాయి. బీజేపీకి 23–27 సీట్లు రాగా, 42 శాతం ఓట్ షేర్ వస్తుందని సర్వేలో తేలింది. కాంగ్రెస్ గత ఎన్నికల కన్నా తక్కువ సీట్లకు పరిమితం కానుండగా, బీజేపీ ఈ రీజియన్ లో భారీగా ఓటు షేర్ తో పాటు సీట్లు సైతం కొల్లగొట్టేలా కనిపిస్తోంది.

# అయోధ్యలో దీపోత్సవం..



లక్నో, నవంబర్ 12, :ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో దీపావళి పండుగ సందడి మొదలైంది. ఇప్పటికే రామ మందిర నిర్మాణంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అయోధ్య...ఇప్పుడు పండుగ సందర్భంగా మరింత అందంగా ముస్తాబైంది.దీపోత్సవ్ కార్యక్రమంలో భాగంగా 51 ఘాట్స్‌లో 24 లక్షల దీపాలను వెలిగించనున్నారు. నవంబర్ 11 మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ కార్యక్రమం మొదలవుతుంది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. 24 లక్షల దీపాలను వెలిగించేందుకు 25 వేల మంది వాలంటీర్లు పాల్గొననున్నారు. ఈ ఈవెంట్‌కి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టీమ్ కూడా వస్తుంది. డ్రోన్ కెమెరా ద్వారా దీపాలను లెక్కించనుంది. యోగి ఆదిత్యనాథ్‌తో పాటు పలువురు కేబినెట్ మంత్రులు పాల్గొననున్నారు. ఇప్పటికే కొందరు అయోధ్యకు తరలి వచ్చారు. దీపోత్సవం తరవాత లేజర్ షో జరగనుంది. దీన్ని కూడా గ్రాండ్‌గా నిర్వహించేందుకు ప్లాన్ చేసింది ప్రభుత్వం. ముఖ్యమంత్రి సహా మంత్రులు వస్తుండడం వల్ల భద్రతపై దృష్టి పెట్టారు పోలీసులు. అయోధ్యను మొత్తంగా 14 పోలీస్ జోన్స్‌గా విభజించారు. ఎఐ సాయంతో సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. అన్నిచోట్లా సీసీ కెమెరాలు పెట్టారు. ప్రతి కదలిక కూడా రికార్డ్ అయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నారు. గతేడాది అయోధ్యలోని సరయు నదీ తీరంలో 15 లక్షల దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో 20 వేల వాలంటీర్లు పాల్గొన్నారు. అది కూడా గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించింది. యావత్తు భారత దేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. వచ్చే ఏడాది జనవరి 22న ఆలయాన్ని ప్రారంభించాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు రామమందిరం ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీకి ఆహ్వానం అందింది. శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు ఢిల్లీలో ప్రధాని మోదీని కలిశారు. రామమందిరంలో జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రధానిని ఆహ్వానించారు. వారి ఆహ్వానాన్ని స్వీకరించిన ప్రధాని వేడుకల్లో స్వయంగా పాల్గొనేందుకు అంగీకరించారు. ప్రధాని మోదీతో సమావేశం అనంతరం శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ మీడియాతో మాట్లాడారు. 2024 జనవరి 22న ఆలయం గర్భగుడిలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు వెల్లడించారు. జనవరి 14న మకర సంక్రాంతి తర్వాత ప్రతిష్ఠాపన ప్రక్రియను ప్రారంభించి, 10 రోజుల పాటు 'ప్రాణ ప్రతిష్ఠ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడంతస్తుల్లో నిర్మిస్తున్న ఆలయం భవనం గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం డిసెంబర్ నాటికి పూర్తవుతుందని ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్‌పర్సన్ నృపేంద్ర మిశ్రా ఇటీవల తెలిపారు.

# టీడీపీ కేడర్ కు కేసుల భయం

## నాలుగున్నర ఏళ్లలో 60 వేల కేసులు

రాజమండ్రి, నవంబర్ 12, : ఎన్నికలకు ప్రణాళికలు, ప్రచారం, మేనిఫెస్టో రూపకల్పన, అభ్యర్థులను ఖరారు చేయడం ఒక ఎత్తు. ఎలక్షనీరింగ్ చేయడం మరో ఎత్తు. పోలింగ్ డేట్‌కు ముందు ఉండే రెండు రోజులు చాలా కీలకం. బూత్‌లలో.. కౌంటింగ్ సెంటర్లల్లో పార్టీ కేడర్ చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఆ రెండు రోజులు ఓటర్లను జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉంటుంది. పోలింగ్ బూత్‌లలో దొంగ ఓటర్లను కనిపెట్టేందుకు ఏజెంట్లు ఉండాలి. ఇదంతా జరగాలంటే? కార్యకర్తలతో ఒక వ్యవస్థను సిద్ధం చేయాల్సి ఉంటుంది. అందుకోసం ఎలక్షనీరింగ్‌లో అనుభవం ఉన్న కేడర్ అవసరం ఎంతో ఉంటుంది. ప్రజల్లో తమ పార్టీపై సానుభూతి ఉన్నా.. ప్రత్యర్ధి పార్టీ మీద వ్యతిరేకత ఉన్నా.. ఎలక్షనీరింగ్ సరిగా చేసుకోలేకపోతే నానా తంటాలు పడాల్సి వస్తుంది. అలాంటి కేడర్ మీద ఇప్పుడు వరుస కేసులు బుక్ అవడం టీడీపీని కలవరపెడుతోందట. పార్టీ ముఖ్య నేతల మీదే కాకుండా.. క్షేత్ర స్థాయిలో టీడీపీ కేడర్ మీద కూడా విపరీతంగా కేసులు నమోదయ్యాయన్నది పార్టీ రాష్ట్ర నాయకత్వానికి వచ్చిన ఫీడ్ బ్యాక్ అట. నాలుగున్నరేళ్ల కాలంలో వివిధ సందర్భాల్లో చేపట్టిన ఆందోళన కార్యక్రమాల పేరుతోనో, లేక మరో రకంగానో మొత్తం 175 నియోజకవర్గాల్లో క్షేత్ర స్థాయి కేడర్‌పై భారీ సంఖ్యలో కేసులు ఉన్నాయట. చిన్న చిన్న అంశాల మీద కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తూ నానా ఇబ్బందులు పెడుతున్నారని టీడీపీ చాలా కాలం నుంచి విమర్శలు చేస్తూనే ఉంది. ఎన్నికలు దగ్గర పడుతున్న క్రమంలో మొత్తంగా ఎన్ని కేసులు ఉన్నాయనే సమాచారాన్ని టీడీపీ అధిష్టానం సేకరించిందట. ఆ ఫిగర్ చూసి పార్టీ పెద్దలకు కళ్ళు బైర్లు కమ్మినట్టు తెలిసింది. ఇప్పటి వరకు ఉన్న లెక్కల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కేడర్ మీద దాదాపు 60 వేల కేసులు ఉన్నట్టు తేలిందట. వీళ్లల్లో చాలా మంది క్షేత్ర స్థాయిలో పార్టీకి సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించేవారే ఉన్నారు. ఎలక్షనీరింగ్‌లో చురుగ్గా ఉండేవారి పైనే ఎక్కువగా కేసులు పెట్టారంటోంది టీడీపీ. ఎన్నికల్లో పైస్థాయి నేతలనే కాకుండా.. క్షేత్ర స్థాయిలో కేడర్‌ను కూడా టార్గెట్ చేసుకుంటూ ప్రభుత్వం ఓ వ్యూహం ప్రకారం కీలకమైన వారి మీద ఏదో ఒక కేసు పెడుతోందన్నది టీడీపీ అభియోగం. ఆ కేసుల పేరుతో పోలింగ్‌కు ముందు వాళ్ళందర్నీ కట్టడి చేస్తే? తమ పని తేలిక అవుతుందన్నది వైసీపీ వ్యూహంగా అనుమానిస్తున్నారు టీడీపీ ముఖ్యులు. ఈ పరిస్థితుల్లో ఈ కేసుల నుంచి కేడర్‌కు ఎలా విముక్తి కలిగించాలనే అంశంపై కిందా మీదా పడుతోందట సైకిల్ పార్టీ నాయకత్వం. ఎన్నికల నాటికి ఈ కేసుల నుంచి కేడర్‌కు విముక్తి కలిగించకుంటే.. ఇబ్బంది వస్తుందన్న ఆందోళన పెరుగుతోందట. అసలు 60 వేల కేసుల మీద న్యాయపోరాటం చేయడం ఎలాగంటూ? లీగల్ ఎక్స్‌పర్ట్స్‌ను సంప్రదిస్తోందట. ఇదే అంశంపై టీడీపీ-జనసేన జేఏసీ సమావేశంలో కీలక చర్చ జరిగింది. టీడీపీతో పాటు కొన్ని చోట్ల జనసేన కేడర్ మీద కూడా ఇదే తరహాలో కేసులు పెట్టారనే అంశం ప్రస్తావనకు వచ్చింది. దీనిపై ప్రత్యేక ఫోకస్ పెట్టి.. న్యాయ పోరాటం చేయాలనే అభిప్రాయానికి వచ్చాయట రెండు పార్టీలు. అయితే అన్ని కేసుల మీద న్యాయపోరాటం అంత తేలికైన విషయం కాదంటున్నారు. దీంతో ఎలక్షన్ టైంకి వ్యవహారం కొలిక్కి రాని పక్షంలో ఎలక్షనీరింగ్‌కు ఇబ్బంది లేకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలనే దాని పైనా ఇప్పటి నుంచే కసరత్తు చేసుకుంటే బెటరన్న సూచనలు వస్తున్నాయట పార్టీ అధినాయకత్వానికి.

## ముత్తూట్ మినీ ఫైనాన్స్ సిబ్బందిపై కేసు నమోదు

పల్నాడు ప్రజాపాలన ప్రతినిధి : సత్తెనపల్లి ముత్తూట్ మినీ ఫైనాన్స్ సంస్థలో గోల్డ్ గోల్ మాల్ వ్యవహారం బయటపడింది. బ్యాంకు అధికారుల గోల్డ్ ఆడిటింగ్ లో ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తాకట్టు బంగారం మోసం పై కేసు నమోదు అయింది. బంగారు ఆభరణాల స్థానంలో నకిలీ బంగారం ముత్తూట్ మినీ ఫైనాన్స్ సంస్థ సిబ్బంది పెట్టినట్లు అనుమానిస్తున్నారు. బాధితుడు శివ నాగ బ్రహ్మాచారి ఫిర్యాదు మేరకు మేనేజరు, గోల్డ్ అప్రైజర్ పై పోలీసులు కేసు నమోదు చేసారు.

## టిప్పర్ ఢీకొని యువకుడు మృతి

కాకినాడ ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా పిఠాపురం మండలం విరవాడ గ్రామంలో రోడ్డు ప్రమాదం జరిగింది. దివిలి నుండి పిఠాపురం వైపుగా కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ అతి వేగంతో ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కోంది. ఈ ప్రమాదంలో కుమారపురానికి చెందిన తుమ్మలపల్లి సుబ్రహ్మణ్యం అనే యువకుడు మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయల పాలైన వ్యక్తిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## ఉత్తరఖండ్ లో కూలిన సొరంగ మార్గం

డెహ్రాడూన్ ప్రజాపాలన ప్రతినిధి :ఉత్తరాఖండ్లో నిర్మాణంలో ఉన్న ఓ భారీ సోరంగ మార్గం లో కొంత భాగం ఆదివారం కుప్పకూలింది. ఈ ఘటనలో 40 మంది వరకు కార్మికులు లోపల చిక్కుకున్నట్టు సమాచారం. ఉత్తరాఖండ్లోని ఉత్తరకాశీలో సిల్క్యారా నుచి దండల్గావ్క మధ్య ఈ టన్నెల్ ఉంది. చార్ధామ్ రోడ్డు ప్రాజెక్టులో భాగంగా 4 కిలోమీటర్ల మేర టన్నెల్ నిర్మాణం జరుగుతోంది. ఉత్తరకాశీ నుంచి యమునోత్రి ధామ్ వరకు 26 కిలోమీటర్ల ప్రయాణాన్ని తగ్గించడమే ఈ ప్రాజెక్ట్ ఉద్దేశ్యం. ఆదివారం తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతంలో టన్నెల్లో ఉన్న 150 మీటర్ల పొడవైన సొరంగ భాగం కూలింది. సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే, జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమై చిక్కుకున్న కార్మికులకు ఆక్సిజన్ అందించేందుకు ఓ పైప్పు ఏర్పాటు చేసి, వారందరినీ రక్షించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. సొరంగం తెరవాలంటే దాదాపు 200 మీటర్ల శ్లాబ్ను తొలగించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

## టపాకాయలు కాలుస్తూ యువకుడి రెండు చేతులకు తీవ్ర గాయాలు

తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి :సత్యవేడు మండలం రాజుల కండ్రిగ గ్రామానికి చెందిన చరణ్ 14 సం "టపాకాయలు కాలుస్తూ చేతులకి తీవ్ర గాయాలు కావడంతో చరణ్ ను ప్రాథమిక చికిత్స కోసం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించినట్లు సమాచారం. పిల్లల తల్లిదండ్రులు తగు జాగ్రత్త తీసుకోవాలి. దీపావళి శుభ సందర్భంలో చిన్న పిల్లలు టపాకాయలు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తగు జాగ్రత్త తీసుకోవాలి.

## ఇజ్రాయేల్ ఆర్మీని ఉగ్రవాద సంస్థగా పరిగణించాలి

**ముస్లిం దేశాలకు ఇరాన్ పిలుపు**

ఇరాన్ నవంబర్ 12 ప్రజాపాలన ప్రతినిధి : ;ఇజ్రాయేల్ ? హమాస్ పరస్పర దాడులతో పాలస్తీనా చిన్నాభిన్నమవుతోంది. గాజాతో పాటు పలు నగరాల్లో లక్షలాది మంది నిరాశ్రయులువుతున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ఇజ్రాయేల్ సైన్యంపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. సౌదీ అరేబియా రాజధాని రియాద్ లో జరిగిన అరబ్, ముస్లిం దేశాల నాయకుల సమావేశం వేదికగా.. పాలస్తీనాలో విధ్వంసం సృష్టిస్తున్న ఇజ్రాయేల్ ఆర్మీని ఉగ్రవాద సంస్థగా పరిగణించాలని ఆయన ముస్లిం దేశాలను కోరాడు. 'గాజాలో ఆక్రమణలకు, నరమేధానికి పాల్పడుతున్న ఇజ్రాయేల్ సైన్యాన్ని ఇస్లాం దేశాలు ఉగ్రవాద సంస్థగా గుర్తించాలి. అంతేకాదు యూదులకు రాజకీయ, ఆర్థిక సంబంధాలకు ముగింపు పలకాలి. వాళ్లతో వ్యాపార కార్యకలాపాలను రద్దు చేసుకోవాలి' అని ఇబ్రహీం పిలుపునిచ్చారు. ఇజ్రాయేల్‌కు సైనిక, ఆర్థిక సహాయం అందిస్తున్న అమెరికాను ఆయన తప్పుపట్టారు. యూదులు వాడుతున్న యుద్ధ సామాగ్రి, ఇంధనం పూర్తిగా అమెరికాకు చెందినదే. గాజాలో జరుగుతున్న విధ్వంసకాండకు అమెరికానే కారణం అని ఇరాన్ అధ్యక్షుడు మండిపడ్డాడు.

## ఎమ్మెల్యే భిక్షాటన

పాలకొల్లు, ప్రజాపాలన ప్రతినిధి :పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో డిట్కో గృహాల లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు బిక్షాటన చేపట్టారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 90 శాతం నిర్మించిన గృహాలకు 10 శాతం పనులు పూర్తి చేసి పేదలకు అప్పగించలేదంటూ వినూత్ననిరసన చేపట్టారు. ఈ ఆందోళనలో భాగంగా రాత్రి 10వ వార్డులో బస చేసిన ఎమ్మెల్యే ఉదయం మున్సిపల్ ఆఫీస్నుంచి పెదగోపురం, మెయిన్ రోడ్ల షాపుల వద్ద బిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనిర్మించిన గృహాలను, లబ్ధిదారుల జీవితాలను సైతం నేటి జగన్ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని విమర్శించారు. జగన్ కళ్లు తెరిపించడానికే ఈనెల 15వ తేదీన పాలకొల్లు చూడు అనే వినూత్న వంటావార్పు కార్యక్రమాన్నిచేపట్టామని తెలిపారు. ప్రజలంతా ఆందోళనలో పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇసుక టెండర్ల విధానం మరో పెద్ద కుంభకోణం

అమరావతి : రాష్ట్రంలో జరుగుతున్న ఇసుకు కుంభకోణంలో ఏపీ సీఎం జగన్ వాటా రూ.50వేల కోట్లయితే.. వెంకటరామిరెడ్డి వాటా ఎంత ? అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు పేర్కొన్నారు. దొంగ వే బిల్స్‌తో రాష్ట్ర సంపదను కొల్లగొడుతున్నారంటూ నక్కా ఆనంద్ బాబు ఆధారాలు బయటపెట్టారు. కలకత్తా నుంచి రహస్యంగా నడిపిన ఇసుక టెండర్ల విధానం మరో పెద్ద కుంభకోణమని నక్కా ఆనంద్ బాబు పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల పొట్ట గొట్టి మరీ వేల కోట్లు ఇసుక ద్వారా దోచుకున్నారన్నారు. ఇసుక కుంభకోణం డబ్బుతోనే వచ్చే ఎన్నికలకు వెళ్లాలని జగన్ చూస్తున్నాడని పేర్కొన్నారు. ఏపీఎండీసీ వీసీ, డైరెక్టర్ గా ఉన్న వెంకటరామిరెడ్డే ప్రతి ఇసుక అక్రమ తవ్వకంలోనూ ప్రధాన వాటాదారు అని నక్కా ఆనంద్ బాబు తెలిపారు. డిప్యుటేషన్ మీద రాష్ట్రానికి వచ్చిన వెంకటరామిరెడ్డి, తెలుగుదేశం ఇచ్చిన ఉచిత ఇసుక విధానంలో అవినీతి అని ఫిర్యాదు చేశాడన్నారు.

## కడప జిల్లాల్లో వలంటీర్ దారుణ హత్య




కడప, నవంబరు 12, :కడపలోని దారుణం చోటుచేసుకుంది. ఎల్ఐసీ ప్రధాన కార్యాలయంలో గ్రామ వాలంటీర్‌ను దారుణంగా హత్య చేశారు. వాలంటీర్‌గా పనిచేస్తున్న భవానీశంకర్ (37) అనే వ్యక్తిని తోటి స్నేహితుడే దారుణంగా హతమార్చాడు. కడప ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘోర ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కడపలోని ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని 14వ డివిజన్‌లో భవానీశంకర్ వాలంటీర్‌గా పనిచేస్తున్నాడు. వాలంటీర్‌గా పనిచేయడమే కాకుండా కడపలోని ఎల్ఐసీ కార్యాలయంలో డిజిటలైజేషన్ విభాగంలోనూ అతను విధులు నిర్వర్తిస్తున్నాడు. అదే కార్యాలయంలో మల్లికార్జున్ అనే తోటి ఉద్యోగస్తుడు భవానీ శంకర్‌కు మంచి స్నేహితుడు. అయితే ఇటీవల ఓ మహిళ విషయమై వీరిద్దరికీ గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలో భవానీ శంకర్‌ను హత్య చేసేందుకు మల్లికార్జున్ పథకం పన్నాడు. దీంతో భవానీ శంకర్‌కు మల్లికార్జున్ ఫోన్ చేసి ఉదయం 9 గంటలకు ఎల్ఐసీ కార్యాలయానికి రావల్సిందిగా కోరాడు. అక్కడికి భవానీ శంకర్ చేరుకోగానే అప్పటికే తన వెంట తెచ్చుకున్న కత్తితో భవానీ శంకర్ మెడపై దాడి చేశాడు. దీంతె అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. అనంతరం మల్లికార్జున్ అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న కడప డీఎస్పీ షరీఫ్ హుటాహుటీన ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పరారీలో ఉన్న నిందుతుడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## రాజస్థాన్ లో దారుణం

అభంశుభం తెలియని నాలుగేళ్ల దళిత బాలికపై ఓ ఎస్సై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ దారుణ ఘటన రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలో శుక్రవారం జరిగింది. ఎస్సైగా పనిచేస్తున్న నిందితుడు భూపేంద్ర సింగ్‌ను ఈ దారుణానికి పాల్పడ్డాడు. శుక్రవారం ఈ దారుణం జరుగగా శనివారం వెలుగులోకి వచ్చింది. దీంతో అతన్ని సస్పెండ్ చేసి, అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్యం స్థిమితంగానే ఉంది. నిందితుడిని రహువాస్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న భూపేంద్ర సింగ్‌గా గుర్తించారు. చిన్నారికి తినుబండారాల ఆశజూపి తన గదిలోకి తీసుకెళ్లి ఆ తర్వాత అఘాయిత్యానికి పాల్పడ్డాడు. విషయం బయటికి పొక్కడంతో స్థానికులు ఆగ్రహంతో పోలీస్ స్టేషన్‌ను చుట్టుముట్టి నిందితుణ్ని చితక్కొట్టారు.

## హిమాచల్ సైనికలతో ప్రధాని దీపావళి



సిమ్లా, నవంబర్ 12, :ప్రపంచ వ్యాప్తంగా దీపావళిని ఘనంగా జరుపుకుంటున్నారు. భారత ఆర్మీ సైనికులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ దీపావళి జరుపుకోనున్నారు. ప్రధాని మోడీ దేశ సరిహద్దు రేఖ లేదా వాస్తవ నియంత్రణ రేఖ వద్ద సైనికుల మధ్య ప్రతి సంవత్సరం దీపావళిని జరుపుకుంటున్నారు. ఈసారి కూడా నరేంద్ర మోడీ సరిహద్దుల్లో దేశ సైనికులతో కలిసి దీపావళి జరుపుకోనున్నారు. భారత్-చైనా సరిహద్దులో హిమాచల్ లోని లేప్చా లో ప్రధాని మోదీ దీపావళిని జరుపుకోనున్నారు. సైనికులకు మిఠాయిలు పంచనున్నారు. దీపావళి సందర్భంగా దేశప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఎక్స్ (మొదటి ట్విట్టర్)లో పోస్ట్ చేస్తూ, 'దేశంలోని మా కుటుంబ సభ్యులందరికీ దీపావళి శుభాకాంక్షలు. ఈ ప్రత్యేకమైన పండుగ మీ జీవితంలో ఆనందం, శ్రేయస్సు , మంచి ఆరోగ్యాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటికే ప్రధాని మోడీ దీపావళి సందర్భంగా స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ దీపావళికి నమో యాప్‌లో వోకల్ ఫర్ లోకల్‌తో భారతదేశం వ్యవస్థాపకత, సృజనాత్మక స్ఫూర్తిని జరుపుకుందాం అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. స్థానికంగా తయారు చేయబడిన ఉత్పత్తులను కొనుగోలు చేసి.. అనంతరం నమో యాప్‌లో ఉత్పత్తి లేదా తయారీదారుతో ఉన్న సెల్ఫీని షేర్ చేయమని కూడా పేర్కొన్నారు. మీరు మీతో పాటు స్నేహితులు, కుటుంబ సభ్యులను కూడా స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయమని ఆహ్వానించండి. సానుకూల స్ఫూర్తిని వ్యాప్తి చేయండని విజ్ఞప్తి చేశారు. నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రతి సంవత్సరం దీపావళి పండుగను సైనికులతో జరుపుకుంటున్నారు. 2014లో దీపావళి సందర్భంగా సియాచిన్ గ్లేసియర్‌లో సైనికులతో కలిసి నరేంద్ర మోడీ దీపావళిని జరుపుకున్నారు. తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ 2015లో పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో సైనికులతో కలిసి జరుపుకున్నారు. 2016లో హిమాచల్‌లోని కిన్నౌర్‌లో సైనికుల మధ్య ప్రధాని నరేంద్ర మోడీ దీపావళి జరుపుకున్నారు. 2017లో జమ్మూ కాశ్మీర్‌లోని గురేజ్‌లో సైనికులతో కలిసి.. 2018 సంవత్సరంలో ప్రధాని మోడీ ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ చేరుకున్నారు. భారత్-చైనా సరిహద్దుకు సమీపంలోని హర్సిల్ గ్రామంలో ఆర్మీ, ఐటీబీపీ సిబ్బందితో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు.

## ఆటోనగర్ లో భారీ అగ్ని ప్రమాదం

విశాఖపట్నంప్రజాపాలన ప్రతినిధి :విశాఖ జిల్లాలోని పెదగంట్యాడ ఆటోనగర్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. తెల్లవారు జామున 3 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఎవర్ గ్రీన్ పాలిమర్స్ ప్లాస్టిక్ కర్మాగారంలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. వెంటనే సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంట లను ఆర్పేందుకు ప్రయత్నాలు చేశారు. మొత్తం 6 అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అగ్నిమాపక అధికారి తెలిపారు. అయితే ప్రమాదానికిగల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్ర మాదం జరిగిందని అనుమానిస్తున్నారు. భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

## తిరుమల శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా దీపావళి ఆస్థానం

తిరుమలప్రజాపాలన ప్రతినిధి : తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ అర్చకులు, తిరుమల జీయంగార్లు, టీటీడీ ఉన్నతాధికారుల సమక్షంలో బంగారు వాకిలి చెంత ఆగమోక్తంగా ఆస్థాన వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా దీపావళి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిట్లు తెలిపారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్టు చెప్పారు. ఈ దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఛైర్మన్ ఆకాంక్షించారు. అంతకుముందు ఆలయంలో మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన పట్టు వస్త్రాలు సమర్పించి రూపాయి హారతి, ప్రత్యేక హారతులను నివేదించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు.

## రేవ్ పార్టీ భగ్నం..

రంగారెడ్డిప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జేబీ విల్లాలలో పై పోలీసులు దాడి చేసి రేవ్ పార్టీని భగ్నం చేశారు. బిగ్బాస్ ఫేమ్, నటి హిమజ ఆధ్వర్యంలో ఈ పార్టీ జరిగింది. ఆమెతో సహా 11 మంది సినీ ప్రముఖులు, బిగ్బాస్ స్టార్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సమచారం. అయితే, హిమజ మాత్రం ఇదంతా ఫేక్ అని క్లారిటీ ఇచ్చారు. ఘటన పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కొత్తిండ్లు లో ఎందుకు రాష్ట్రానికి జగన్ కావాలి కార్యక్రమం

మదనపల్లెప్రజాపాలన ప్రతినిధి :ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా గెలుపించు కోవాలని ఎమ్మెల్యే నవాజ్ భాషా పిలుపునిచ్చారు. నేడు మదనపల్లె రూరల్ మండలం కొత్తిండ్లు నందు ఎందుకు రాష్ట్రానికి జగన్ కావాలి అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు హబీబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, మండల కన్వీనర్ దండు కరుణాకర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ఏ విధంగా విజయవంతం చేశారో అదే విధంగా ఈ కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.

## మైనార్టీలను మోసం చేసిన ఎకైక సీఎం జగన్

మదనపల్లెప్రజాపాలన ప్రతినిధి :భారతదేశ చరిత్రలో మైనార్టీలను మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆరోపించారు. నేడు మదనపల్లె పట్టణంలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు నాదెళ్ల శివ, నాగవేణి, వసంత్, నాగూర్ వలి, ఇంతియాజ్, షంషీర్, నవీన్ చౌదరి, బాలు స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూస్తూ, వారి ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి ఆ సమాజానికి ద్రోహం చేసిన వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడని ఎద్దేవా చేశారు. వారికి రావాల్సిన అనేక సంక్షేమ పథకాలను తొలగించి అన్యాయం చేశారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా గెలుపించు కుంటేనే మైనార్టీల సంక్షేమం జరుగుతుందని స్పష్టం చేశారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 14, నవంబరు 2023

# ప్రశ్నిస్తే కఠిన శిక్షలు తప్పవా!

లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు ముడుపులు తీసుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న టిఎంసి ఎంపి మహువా మొయి త్రా లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేసేందుకు రంగం సిద్ధమవుతున్నది. లోక్‌సభ నుంచి ఆమెను బహిష్కరించాలని బిజెపి ఎంపి వినోద్ కుమార్ సోన్‌కర్ నేతృత్వంలోని నైతిక విలువల కమిటీ సిఫారసు చేయడంతో ఇక తుది నిర్ణయం తీసుకోవాల్సిన స్పీకర్ ఓం బిర్లా ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో ఊహించడం కష్టం కాబోదు. పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధంగా ఈ కమిటీ ఆమోదించడానికి ముందే నివేదికలోని అంశాలు బయటకు రావడం, మొయిత్రా ఎంపి సభ్యత్వంపై వేటు వేసేలా కమిటీ సిఫారసు చేయబోతున్నదంటూ కథనాలు వెలువడటం గమనిస్తే ఇదంతా ఒక వ్యూహం ప్రకారం జరుగుతున్నట్లు స్పష్టం అవుతుంది.ఓ ఎంపిని లోక్‌సభ నుంచి బహిష్కరించాలంటూ ఎథిక్స్ కమిటీ సిఫారసు చేయడం భారత పార్లమెంట్ చరిత్రలోనే ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఆరోపణలపై లోతుగా పరిశీలన జరుపకుండానే హడావుడిగా నిర్ణయం తీసుకున్నారా? అనే అనుమానాలు ఈ సందర్భంగా కలుగుతున్నాయి. బిజెపి అదానీ వ్యవహారంపై తాను ప్రశ్నిస్తూ వున్నందుకే ఈ విధంగా చేస్తున్నారని మహువా మొయిత్రాతో పాటు పలువురు ప్రతిపక్ష నేతలు ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్త అదానీని ప్రశ్నించినందుకు ఎంతటివారైనా 'భారీ మూల్యం' చెల్లించుకోవాల్సి వస్తుందనే సంకేతం ఇటీవల కాలంలో పలు సందర్భాలలో ఇస్తున్నారు. ఇదే విషయమై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇంతకు ముందు పార్లమెంట్ సభ్యత్వాన్ని కోల్పోవలసి వచ్చింది. పరువు నష్టం కేసులో భారత దేశ చరిత్రలో అంతటి 'కఠిన శిక్ష'ను ఇంతకు ముందు మరెవ్వరికీ దేశంలో ఏ కోర్టు కూడా విధించకపోవడం గమనార్హం.తాజాగా, చైనా నుండి నిధులు పొందుతున్నారన్న ఆరోపణలపై న్యూస్ క్లిక్ సంపాదకుడిని కూడా అరెస్ట్ చేశారు. ఆ సంపాదక బృందం సహితం ఆదానీ ఆర్థిక అక్రమాలపై వరుసగా కథనాలు రాస్తుండటమే కారణమనే ప్రచారం జరుగుతున్నది. ప్రస్తుతం జైలులో ఉన్న ఆప్ ఎంపి సంజయ్ సింగ్ కూడా ప్రశ్నిస్తూ వుండటమే కారణంగా దర్యాప్తు సంస్థల దృష్టిని ఆకట్టుకున్నారనే వాదన వినిపిస్తున్నది. మహువా మొయిత్రా విషయంలో సహితం వచ్చిన ఆరోపణల ఆధారంగా నిర్ధారణకు వచ్చి, ఆమె లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలనే సిఫార్సు చేసే విధంగా తీవ్రమైన నిర్ణయాన్ని ఎథిక్స్ కమిటీ తీసుకుంది. కానీ, ఆరోపణల తార్కికతను పరిశీలించే ప్రయత్నం చేసినట్లు కనబడటం లేదు. ఆమె లోక్‌సభలో ప్రశ్నలు వేసేందుకు డబ్బు తీసుకున్నారనే ప్రధాన ఆరోపణకు మద్దతుగా నగదు ఎప్పుడు, ఏ విధంగా బదిలీ జరిగిందో పరిశీలించినట్లు కనిపించదు. ఆమెకు 'ముడుపుల చెల్లించాను' అని చెబుతున్న వ్యాపారవేత్తను ప్రశ్నించే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం. మహువా మొయిత్రా వత్తిడులకు లొంగిపోయేలా 'బలవంతం' కు గురయినట్లు దర్శన్ హీరానందానీ తన అఫిడవిట్‌లో పేర్కొన్నట్టు మీడి యా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఆమె ఒత్తిడులను కాదనలేకపోయానని చెప్పినట్లు చెబుతున్నారు. ఈ అఫిడవిట్ వాస్తవమైతే, హీరానందానీ వాస్తవానికి ఎంపికి ప్రశ్నలు అడగడానికి 'ముడుపులు' ఇచ్చి నేరానికి పాల్పడినట్లు స్పష్టం అవుతుంది. ఆయనపై ఎటువంటి క్రిమినల్ చర్యలకు సిఫార్సు చేయకుండానే ఆమెను పార్లమెంట్ నుండి సస్పెండ్ చేయడం పట్లనే ఆసక్తి చూపడం విస్మయం కలిగిస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల మొదటి రోజు డిసెంబర్ 4న లోక్‌సభ ముందు ఈ 500 పేజీల నివేదికను ప్రవేశపెట్టే వరకు అందులో అసలు ఏముందో పూర్తిగా తెలిసే అవకాశం లేదు. అయితే, తనపై వచ్చిన ఆరోపణల సందర్భంగా మొయిత్రా వేసిన 62 ప్రశ్నలను కూడా కమిటీ పరిశీలించే ప్రయత్నమే చేయలేదు.ఆ ప్రశ్నలను హీరానందానీ కోసం ఆమె తన లాగిన్ నుండి అడిగేందుకు అనుమతి ఇచ్చారా? లేదా ఆమె అడగాలి అనుకున్న ప్రశ్నలను ఆమె లాగిన్ ద్వారా పంపడం ద్వారా ఆయన 'పోస్ట్ మెన్' పని చేశారా? ఈ విధంగా ఆమె ప్రశ్నలను, ఆమె లాగిన్ ద్వారా పంపడానికి ఆయనకు ఉన్న ప్రత్యేక ఆసక్తి ఏమిటి? సాధారణంగా ప్రజా ప్రతినిధులు తమకు సంబంధించిన ఉత్తర, ప్రత్యుత్తరాలకు సంబంధించి ఇతరుల సహకారం తీసుకోవడం సర్వసాధారణం. అదే విధంగా హీరానందానీకి చెందిన దుబాయ్ కార్యాలయం నుండి కేవలం సెక్రటేరియల్ సహాయాన్ని ఉపయోగించినట్లు మొయిత్రా చేస్తున్న వాదనకు చట్టబద్ధత లభిస్తుంది. అదేమీ లేకుండా ఆయా ప్రశ్నలు అడిగినందుకు ఆమె ఆ పారిశ్రామికవేత్త నుండి గాని లేదా మరెవరి నుండైనా గాని 'ముడుపులు' స్వీకరించినట్లయితే ఖచ్చితంగా నేరం కాగలదు. కానీ, ఆమె విషయంలో ఆ విధంగా జరిగినట్లు ఎటువంటి ఆధారాలను ఇప్పటి వరకు బహిరంగ పరచలేదు. హీరానందానీ సహితం నిర్దుష్ట ప్రశ్నలు అడిగినందుకు ఆమెకు 'ముడుపులు' చెల్లించినట్లు తన అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు ఎటువంటి కథనాలు వెలువడలేదు. అయితే, హీరానందానీ కథనంలో వాస్తవాలను పరిశీలించేందుకు ఎథిక్స్ కమిటీ ఎటువంటి ప్రయత్నం చేయకుండా, ఆ బాధ్యతను సిబిఐ, ఇడి, ఆదాయ పన్ను శాఖలతో పాటు కేంద్ర హోం మంత్రిత్వ శాఖపై పడవేసింది. అంటే, వాస్తవాలు నిర్ధారించుకోకుండానే ఆమె పార్లమెంట్ సభ్యత్వంపై వేటు వేసేందుకు తొందర పడటం వెనుక రాజకీయ ఉద్దేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఆమెపై మొదటగా ఫిర్యాదు చేసిన న్యాయవాది జై అనంత్ దేహాద్రిని పిలిపించి విచారించిన ఎథిక్స్ కమిటీ, హీరానందానీని మాత్రం పిలిపించే ప్రయత్నం చేయలేదు. హీరానందానీని పిలిపించి ప్రశ్నించాలని కొంత మంది సభ్యులు సూచించినప్పుడు అంగీకరించి, అందుకు ఎటువంటి ప్రయత్నం చేయకుండానే కమిటీ నివేదిక సిద్ధం చేయడం పట్ల ఒక సభ్యుడు గిరిధర్ యాదవ్ విస్మయం వ్యక్తం చేశారు. అనైతిక ప్రవర్తన, హీరానందానీ నుండి నగదు, బహుమతులను అందుకొని ప్రశ్నలు అడిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మహువా నవంబర్ 2న కమిటీ ముందు హాజరైనప్పుడు చైర్మన్ మాత్రమే ముందుగా సిద్ధం చేసుకున్న ప్రతి నుండి ఆమెను వరుసగా ప్రశ్నలు అడిగారు. మిగిలిన సభ్యులు ఎవ్వరూ అడగలేదు. సమావేశానికి హాజరైన ముగ్గురు మహిళా ఎంపిలలో ఒక్కరు కూడా ఎలాంటి ప్రశ్నలను అడగలేదు.ఆ ప్రశ్నల పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ దుర్మార్గమైన, అనైతికమైన, స్త్రీ ద్వేషపూరితమై ప్రశ్నలని ఆరోపిస్తూ మొయిత్రా బయటకు వెళ్ళిపోయినా మహిళా సభ్యులైనా మాట్లాడలేదు. గత గురువారం కమిటీ సమావేశంలో 500 పేజీల నివేదికను ప్రవేశపెట్టి కేవలం ఐదు నిమిషాలలో ఆమోదించారు. కనీసం ఆ నివేదికను చదివేందుకు కూడా సభ్యులకు వ్యవధి ఇవ్వకపోవడం గమనార్హం. కనీసం ఎటువంటి చర్చ కూడా జరగానే లేదు. అంటే మహువా మొయిత్రా లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ముందుగానే నిర్ణయించుకున్నట్లు భావించాల్సి వస్తున్నది. ఏదేమైనా వత్తిడులను ఎదుర్కొనే బలమైన వ్యక్తులను ప్రశ్నించే సాహసం చేసే ఎంతటి వారైనా తగు 'మూల్యం' చెల్లించాల్సి వస్తుందని పలు సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. మహువా మొయిత్రా ఒక బ్యాంకర్‌గా ఆర్థిక వ్యవహారాలపై, అంతర్జాతీయంగా కంపెనీల వ్యవహారంపై తగు అవగాహన గల వ్యక్తి.

# ఓటే నీ ఆయుధం.... నిర్లక్ష్యం తగదు సోదరా..

2023 తెలంగాణ శాసనసభ కు జరిగే ఎన్నికల సమరంలో అభ్యర్థులు ప్రచార హోరును పెంచుతున్నారు. కీలక పోరు, ప్రచార హోరు ఊపందుకొని దూసుకుపోతున్నారు. ప్రజా పాలకులంటే? ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నికల్లో ఓట్ల ద్వారా ఎన్నుకోగా పాలకులుగా అధికార పీఠాన్ని అధిష్టిస్తారు. పాలకుల్ని ప్రజలు మోస్తున్నా ప్రజలందరినీ వారు మోయాలి. ప్రజల కష్టాలను తొలగించి సంక్షేమ, సమ్మిళిత, సమ సమాజాన్ని నిర్మిస్తూ పాలితుల రక్షణ బాధ్యతలు చేపట్టాలి. కన్న తండ్రి ఎలా బాధ్యతతో ఉంటాడో అలా ఉంటూ ప్రజల ప్రీతి పాత్రుడవ్వాలి. బిడ్డ ఏడుపు విన్న తల్లి ఎలా పరిగెడుతుందో.. అలా ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు నాయకుడు అలా పరుగెత్తాలి. అలాంటి వారే నిజమైన ప్రజాసేవకులు. లీడర్(నాయకుడు) అంటే? వైబ్రేషన్ దండును ముందుండి నడిపించేవాడు. మంచికై పరితపించడం, ముక్కుసూటితనం నిజమైన నాయకుడి నైజం. జనాన్ని తన వెంట నడిపించుకునే నైపుణ్య శీలి. ఆత్మస్థైర్యాన్ని కొండంత నింపుకొని ప్రజా అనుగ్రహాన్ని పొందుతూ అభద్రతాభావం లేనివాడే నాయకుడు. ఎంత చదువు ఉన్నా మిడిసిపడకుండా వినయంగా ఉండాలి. ఎన్ని అభివృద్ధి పనులు చేసినా ఓర్పు కలిగి ఉండాలి. ఎలాంటి స్వార్థం లేకుండా మంచి పనులు చేయాలి. ప్రజాపాలనంటే.. కల్లబొల్లి మాటలు చెప్పడం కాదు? పారదర్శకమైన ఆచరణే ఆ నాయకున్ని రక్షిస్తుంది. లేకుంటే ఎంతటి నాయకుడైనా ఓటర్ల మన్నన పొందనప్పుడు అగాథంలో పడిపోక తప్పదు. ఇదంతా ఆదర్శానికేనా.. ఆ రాత పూతలకేనా! ఈ ప్రశ్న పాతదైనా నేటికి ఎప్పటికి ప్రశ్నలు ప్రశ్నలు గానే మిగిలిపోతున్నాయి. మన రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ పార్టీల బి ఫారములతో గుర్తింపు పొంది ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. తుఫాన్ వేగంతో మేనిఫెస్టోలో హామీల జోరు.. ప్రచార హోరును చూస్తున్నారు, భరిస్తున్నారు ప్రజలు. నాయకులు ఏసి బంగ్లాలు, అట్టహాసాలు, ఆర్భాటాలు, వైభోగాలు వదిలిపెట్టి ప్రజల ఇళ్ళ ముందు ఓట్ల కోసమై వాలుచున్నారు. ఎవరి గొప్పలు వారు సభలు, సమావేశాల్లో, ర్యాలీలలో ఊదరగొడుతున్నారు. ప్రత్యర్థుల బలహీనతలను ఓటరు మహాశయుల చెవులు పగిలేలా ఢంకా బజాయిస్తూ దండోరా వేస్తున్నారు. రాజకీయ పార్టీ(నేత)లు ఈ ఎన్నికల్లో వేస్తున్న ఎత్తులు, జిత్తులన్నీ ప్రజలను ప్రలోభ పెట్టి, అమలు కాని హామీలతో అధికారపక్షం అధికారాన్ని నిలుపుకోవడానికి, ప్రతిపక్షం ఏదోలా అధికారాన్ని చేపట్టడానికి ప్రజలపై వల్లమాలిన ప్రేమ ఒలకబోస్తున్నారు. కులం, మతం, వర్గాల వారీగా జనాన్ని ప్రసన్నం చేసుకోవడానికి



సకల అవస్థలు పడుతున్నారు. ఎన్నికలు దగ్గర పడుతుంటే? ప్రచార హోరు, విమర్శల జోరు పెంచుకుంటూ అభివృద్ధి మాది అంటే! అవినీతి మీది అని? కాదు మీదేనని ఒకరిపై ఒకరు పార్టీ(నాయకు)లు రాజకీయ బురద చల్లుకుంటున్నారు. కానీ అందరూ వంతుల వారిగా జాతి సంపదను కొల్లగొట్టిన వాళ్లే?. అభివృద్ధి చేశామంటూ చెప్పే నాయకు(పార్టీ)ల చిలుక పలుకులు నేతి బీరలో నెయ్యి చందమే. నిజంగా అభివృద్ధి జరిగింది నాయకులకు మాత్రమే. ప్రజల బ్రతుకులు దుర్భరంగా ఉన్నాయనేది వాస్తవం కాదా!. 75 ఏళ్ల స్వాతంత్ర్య వజ్రోత్సవాలను జరుపుకున్నాం. ఇంకా రాజకీయ, ఆర్థిక, సామాజిక సమానత్వం, స్వేచ్ఛ అందక ప్రజలు పేదరికంలో స్వాతంత్ర్యం నాటి జనాభా కంటే ఎక్కువ ఉన్నారు. నాయకుల చుట్టూ కొందరు స్వార్ధపరులు కోటరీ(గ్రూపు)గా తయారవుతారు. వారి స్వార్థం కోసం అంతా బాగుందనే నమ్మకం కలిగిస్తూ ప్రజా వ్యతిరేకతను అధినేత ఆశీస్సులతో వారి దృష్టికి రాకుండా చూస్తారు. దీనివల్ల ఆ నాయకులకు అపార నష్టం జరిగేంతవరకు తెలుసుకోలేరు. అందుకే వారే స్వయంగా ప్రజా స్థితిగతులను తెలుసుకుంటూ పరిష్కరించాలి. నేడు జరుగుతున్న ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో ఇలాంటి అవకతవకల వల్ల రాత్రికి రాత్రే పార్టీలు మారడం చూస్తున్నాం. ఎన్నికల ప్రచారంలో రాజకీయ పక్షా(నాయకు)లకు దేశం, రాష్ట్రం మీద గాని ప్రజల మీద గాని ఏ మాత్రమైనా గౌరవభావం, ప్రేమ, భక్తి ఉంటే? ఏరులై పారుతున్న నల్లధనాన్ని, మద్యాన్ని, ఆల్ ఫ్రీ హామీలను నిరోధించేందుకు రాజకీయల్లో విలువల కోసం చేతులు కలపాలి. రాజకీయ పార్టీలన్నీ ధనవంతులనే ప్రజాప్రతినిధులను చేయాలనుకునే దౌర్భాగ్య సంస్కృతికి చరమగీతం పాడాలి. జాతీయ, ప్రాంతీయ పార్టీలు ఆ దిశగా రాజకీయాల్లో నైతిక విలువలు పెంపొందేలా చిత్తశుద్ధిని ప్రదర్శించాలి. లేకపోతే ఎన్నికలలో పవిత్రత, విలువలు ప్రజాస్వామ్య పరిరక్షణ అందని ద్రాక్ష గానే మిగిలిపోతున్నాయి. డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసే హీన సంస్కృతి క్షమించరాని నేరం. అన్ని పార్టీలు తరతమ భేదాలు లేకుండా యధేచ్ఛగా ఆ మహా అపరాధానికి ఒడిగడుతున్నాయి. ఇలా కాసుల మూటలతో జనాన్ని ప్రలోభ పెట్టి పార్టీలు దండుకుంటున్న ఓట్లు దేశానికి తీవ్రంగా చేటు చేస్తున్నాయి. ప్రజాస్వామ్య పాలనలో అధికారం పొందడానికి ప్రజలకు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలి. గెలిచి పదవిలోకి వచ్చాక మాట తప్పి, మడమ తిప్పుచున్నారు. పార్టీ(నాయకు)లు ఓట్లేసిన ప్రజలను అలా నిలువునా ముంచివేస్తున్నాయి. అందుకే గతంలోనే ఎన్నికల సంఘం.. మీరు చేయగలిగేవే చెప్పండి.. ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారు? ఎంత కాలంలో పూర్తి చేస్తారో మేనిఫెస్టోలో స్పష్టంగా వివరించండి అని హితబోధ చేసింది. వారి హితబోధలు పార్టీ(నాయకు)లకు రుచించడం లేదు. ఇలా ఆపద మొక్కులు మొక్కడంలో పార్టీలు పోటీ పడుతున్నాయి. గడువులోగా హామీలను నెరవేర్చని పార్టీలు గద్దె దిగిపోయేలా! మరో ప్రత్యేక చట్టాన్ని అమలులోకి తీసుకురావలసి ఉంది. రాజకీయాల్లో నైతిక విలువలకు తిలోదకాలిస్తూ, చట్టసభల గౌరవ ప్రతిష్టలకు విఘాతం కలిగిస్తున్న కొద్దీ ప్రజాస్వామ్యంపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుంది. అంతిమంగా నియంతృత్వం, విద్వేషాలకు దారితీస్తుంది. జనాన్ని నమ్మించి గొంతు కోసే విధ్వంసక రాజకీయాలకు అడ్డుకట్ట పడాలంటే!. మాన్యునికైనా సామాన్యునికైనా సమాన విలువనిచ్చేలా డాక్టర్ అంబేద్కర్ అందించిన "ఓటు" విలువను గుర్తించండి. ప్రజాస్వామ్య సౌధానికి ఓటర్లు పునాదులు. సమాజంలో విలువల రక్షణ కోసం ప్రజలు చైతన్యవంతులై ఉద్యమించకపోతే, ఈ కుళ్ళు నుంచి తప్పించుకోవడం సాధ్యం కాదు. ప్రలోభాలకు లొంగకుండా కుళ్ళు రాజకీయాలు కడిగేసే పథ రచనకు పూనుకోవాల్సింది ముమ్మాటికి ప్రజలే. "నెపోలియన్ చెప్పినట్లుగా భూమి పోతే భూమిని సంపాదించొచ్చు గాని టైంను ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తీసుకోలేం" అన్న కఠిన సత్యాన్ని గుర్తుఎరగాలి... ఒక్క క్షణం నిర్లక్ష్యం చేయడం వల్ల కోల్పోయిన అవకాశం.. మరో క్షణం నుంచి నీ జీవిత నాశనానికి పునాది అవుతుంది. కాబట్టి ఆలోచించి ఓటు వెయ్యి. అవినీతి రహితమైన విలువలతో కూడిన నిస్వార్ధంగా సేవలు అందించే పాలకులకు పాలనా పగ్గాలు ఇవ్వండి. ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు అందించండి. అమ్ముడుపోకు ఆగం కాకు. మంచి నాయకున్ని ఎన్నుకుంటేనే ప్రజాస్వామ్యం బతికి బట్ట కడుతుంది.. ...

**మేకిరి దామోదర్, వరంగల్**

# పాలస్తీనా తిరుగుబాటుకు కారణాలు

49 ఏళ్ల క్రితం అమెరికా, ఇజ్రాయెల్ దౌత్య ఓటమి చెందాయి. పాలస్తీనా, ఐక్యరాజ్య సమితి గెలిచాయి. 13 నవంబర్ 1974 న పాలస్తీనా విమోచన సంస్థ (పిఎల్ఒ) అధ్యక్షుడు యాసర్ అరాఫత్ ఐరాస సర్వసభ్య సభలో నాటకీయంగా ప్రవేశించారు. శాంతి కావాలో, స్వాతంత్ర్య యోధుని తుపాకి కావాలో నిర్ణయించమని విశ్వసమూహాన్ని సవాలు చేశారు. క్రైస్తవులు, యూదులు, ముస్లిం లు ప్రగతి, సౌభ్రాతృత్వం, న్యాయం, సమానతలతో కలిసి జీవించ గల ప్రజాస్వామ్య దేశం కోసం పిఎల్ఒ కలలు కంటోంది, ఆశిస్తోంది. తన స్వీయ సంకల్ప సాధన పోరాటంలో పాలస్తీనియన్లకు అండగా నిలవమని సర్వసభ్య సభకు విజ్ఞప్తి చేస్తోంది. (శాంతి సంకేత) ఆలివ్ కొమ్మను ఒక చేత్తో, స్వాతంత్ర్య యోధుని తుపాకిని మరొక చేత్తో పట్టుకొని వచ్చాను. నా చేతి నుండి ఆలివ్ కొమ్మను పడనివ్వకండి అని విన్నవించారు. ఐరాస సమావేశ మందిరాల్లో తమ నాయకుని ఉనికి పాలస్తీనియన్లకు ఆనందాన్ని కలిగించింది. ఏళ్ల తరబడి పాలస్తీనియన్లకు ప్రత్యేక దేశ గుర్తింపును నిరాకరించిన అమెరికా, ఇజ్రాయెల్‌లు ఐరాసలో అరాఫత్ రాకను వ్యతిరేకించాయి. పాలస్తీనియన్లను ప్రజలుగా కాక శరణార్థులుగానో, తీవ్రవాదులుగానో గుర్తించాలన్నాయి. భద్రతా మండలి 22 నవంబర్ 1967లో ఆమోదించిన 242 వ తీర్మానం శాంతి సాధన కోసం, యుద్ధంలో తాను ఆక్రమించిన ప్రాంతాలను వదలమని ఇజ్రాయెల్‌ను కోరింది. కాని పాలస్తీనియన్లను శరణార్థులుగానే ప్రస్తావించింది. 1968లో ఇజ్రాయెల్ ప్రధాని గోల్డా మీర్ పాలస్తీనియన్లే లేరన్నారు. అయితే 1968 నుండి పోరాట హక్కు, స్వీయ నిర్ణయాధికారాలతో సహా పాలస్తీనియన్ల విడదీయరాని హక్కులను గుర్తిస్తూ ఐరాస అనేక తీర్మానాలను చేసింది. అమెరికా, ఇజ్రాయెల్‌లు వాటికి వ్యతిరేకంగా ఓటేశాయి. అరబ్, - ఇజ్రాయెల్ శాంతి చర్చల్లో పాలస్తీనియన్ అరబ్బుల న్యాయమైన కోర్కెలను తీర్చాలి. 1948లో ఇజ్రాయెల్ ఏర్పడగానే 7.5 లక్షల పాలస్తీనియన్లు పాలస్తీనాను విడిచి పారిపోయారు. పాలస్తీనియన్లకు ప్రత్యేక దేశ కల్పన ఉద్దేశంతో 1964లో ఈజిప్టు రాజధాని కైరోలో అరబ్ లీగ్ శిఖరాగ్ర సమావేశంలో పిఎల్ఒ స్థాపించబడింది. తర్వాత ఇజ్రాయెల్‌కు ఉత్తరాన ఉన్న మధ్య ఆసియా దేశం లెబనాన్ కేంద్రంగా పిఎల్ఒ పని చేసింది. 1969 నుండి 2004లో మరణించే వరకు సైనిక నాయకుడు యాసర్ అరాఫత్ పిఎల్ఒ అధ్యక్షునిగా పని చేశారు. ఇజ్రాయెల్‌పై ప్రత్యక్ష దాడులకు పరిమితమవుతామని 1974లో అరాఫత్ ప్రకటించారు. అప్పుడు అరబ్ దేశాలు పిఎల్ఒను పాలస్తీనియన్ల ఏకైక చట్టబద్ధ ప్రతినిధిగా గుర్తించాయి. 1976లో అరబ్ లీగ్‌లో కలుపుకున్నాయి. 1974లో అరబ్ దేశాలు పిఎల్ఒను గుర్తించినా అమెరికా గుర్తించలేదు. అరబ్బులకు, యూదులకు వారివారి భూమిపై ఒకే రకమైన ప్రాథమిక హక్కులున్నాయని 1988లో పోప్ అరాఫత్‌ను వాటికన్‌లో స్వాగతించారు. 1989 మొదటి వారంలోనే 70 దేశాలు 'కొత్త' పాలస్తీనా దేశాన్ని గుర్తించాయి. నార్వే రాజధాని ఓస్లోలో అరాఫత్, ఇజ్రాయెల్ ప్రధాని యిటక్ రాబిన్‌ల మధ్య అనేక ఒప్పందాలు జరిగాయి. ఈ శాంతి కృషికి వీరిద్దరికీ కలిపి 1994 నోబెల్ శాంతి బహుమతి లభించింది. ఈ ఒప్పందాలలో పాలస్తీనా నేషనల్ అథారిటీ ఏర్పాటయింది. 13 సెప్టెంబర్ 1993న ఇజ్రాయెల్ గాజా, వెస్ట్ బ్యాంక్ ప్రాంతాలపై పాలస్తీనియన్లకు సర్వాధికారాన్ని ఇచ్చింది. తర్వాత అమెరికా పిఎల్ఒను గుర్తించింది. 1996లో జరిగిన ఎన్నికల్లో అరాఫత్ పాలస్తీనా అథారిటీ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అయితే ఆయన ప్రజాస్వామ్యం లోపభూయిష్టంగా ఉందని విమర్శలు ఉన్నాయి. 2006లో పాలస్తీనా శాసన మండలి ఎన్నికల్లో ముస్లిం సున్నీ సమరశీల బృందం హమాస్, పిఎల్ఒ బహుళ పక్ష బృందం ఫతాపై ఆధిక్యత సాధించింది. ఈ రెండు సంస్థల మధ్య 2007 లో హింసాయుత ఘర్షణ జరిగింది. గాజా యుద్ధంలో హమాస్ ఫతాను ఓడించింది. ఫలితంగా వెస్ట్ బ్యాంక్‌లో ఫతా పాలన కొనసాగింది. గాజా హమాస్ పాలన కిందికి వచ్చింది. 2014లో హమాస్, ఫతాలు కలిసి ఏకీకృత జాతీయ పాలస్తీనియన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఐరాస సర్వసభ్య సభ 2012లో పాలస్తీనాను సభ్యత్వం లేని పరిశీలన దేశంగా ఓటేసింది. ఫలితంగా పాలస్తీనాకు ఐరాస సర్వసభ్య సభలో చర్చల్లో పాల్గొనే అవకాశం లభించింది. పిఎల్ఒకు 2015లో అంతర్జాతీయ నేర న్యాయస్థానంలో సభ్యత్వం ఇచ్చారు. ప్రస్తుతం మహ్మద్ అబ్బాస్ పిఎల్ఒ, పాలస్తీనా అథారిటీలకు అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. ఈయన సాపేక్షికంగా హద్దులకు లోబడి పని చేసే నాయకుడుగా పేరుపొందారు. అంతర్జాతీయంగా పాలస్తీనాకు ప్రత్యేక దేశం హోదా గుర్తింపు కోసం పిఎల్ఒ కృషి చేస్తోంది. ఇజ్రాయెల్-, పాలస్తీనా రెండు దేశాల కొనసాగింపు పాలస్తీనా సమస్యకు సరయిన పరిష్కారం. కాని ఇది అమెరికా, ఇజ్రాయెల్ లకు ఇష్టం లేదు. 2017 లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తటస్థ దేశం జెరుసలెంను ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తించారు. ఇది అరబ్బులు, వారి మిత్ర దేశాలకు ఆగ్రహం తెప్పించింది. తీవ్రవాదికి, విప్లవకారునికి తేడా ఉంది. వారి పోరాట లక్ష్యాలు వేరు. తమ పంతాన్ని నెగ్గించుకోడానికి, తమ భావాలను రుద్దడానికి, హింసావాదం, ఉద్రేకాలతో ఇతరులను భయపెట్టి ఆక్రమణలతో, వలసవాదంతో, అణచివేత, యుద్ధచర్యలతో మానసిక ప్రతిచర్యలకు పాల్పడేవారు, సమాజ వ్యతిరేక మార్గాలను ఎంచుకునేవారు తీవ్రవాదులు. వారి పంతం, భావాలు సరైనవి కావచ్చు, కాకపోవచ్చు. న్యాయమైన లక్ష్యాల కోసం నిలబడి, ఆక్రమణదారులు, వలసవాదుల నుండి స్వేచ్ఛ, విముక్తుల కోసం పోరాడేవారు విప్లవకారులు. వీరి గమన గమ్యాలు, కార్యక్రమాలు బలహీనుల పక్షాన న్యాయం, సమానత్వాల కోసం ఉద్దేశించబడి ఉంటాయి. ఇజ్రాయెల్ పాలస్తీనా భూభాగాలను ఆక్రమించింది. వారి హక్కులను హరించింది. హింసకు, హత్యలకు పాల్పడింది. మాటలతో, చేతలతో అడుగడుగునా భయాలకు గురి చేసింది. ఇజ్రాయెల్ దుశ్చర్యలకు అమెరికా,ఇంగ్లండ్, ఫ్రాన్స్, జర్మనీ వంటి సామ్రాజ్యవాద దేశాలు వత్తాసు పలికాయి, సహకరించాయి. ఐరాస వ్యవస్థాపక ఒప్పందం 12 వ అధ్యాయం ప్రకారం అంతర్జాతీయ శాంతి భద్రతల రక్షణ, ఉల్లంఘన, ఆక్రమణ, యుద్ధ నివారణకు భద్రతా మండలి సైనిక, నిస్సైనిక చర్యలు తీసుకోవచ్చు.

# వైసీపీ, జనసేన, టీడీపీ క్రాకర్స్

ఒంగోలు, నవంబర్ 12, :వచ్చే ఏడాది ఏపిలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది దీపావళి క్రాకర్స్‌ను అమ్ముకునేందుకు వ్యాపారులు కొత్త కొత్త మార్గాలు అన్వేషిస్తున్నారు. ఇప్పటికే తెలంగాణాలో నామినేషన్లు వేసి ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు తలమునకలై ఉన్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు. అందులో భాగంగా దీపావళి పండుగలో ప్రముఖ పాత్ర పోషించే బాణాసంచాను అమ్ముకునేందుకు వ్యాపారులు లేటెస్ట్ ట్రెండ్‌ను అనుసరిస్తున్నారు.వచ్చే ఏడాది ఏపిలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది దీపావళి క్రాకర్స్‌ను అమ్ముకునేందుకు వ్యాపారులు కొత్త కొత్త మార్గాలు అన్వేషిస్తున్నారు. ఇప్పటికే తెలంగాణాలో నామినేషన్లు వేసి ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు తలమునకలై ఉన్నారు.ఓటర్లను ఆకట్టుకునేందుకు తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు. అందులో భాగంగా దీపావళి పండుగలో ప్రముఖ పాత్ర పోషించే బాణాసంచాను అమ్ముకునేందుకు వ్యాపారులు లేటెస్ట్ ట్రెండ్‌ను అనుసరిస్తున్నారు.ముఖ్యంగా ఏపిలో లీడర్స్ ఫోటోతో క్రాకర్స్ మార్కెట్లోకి వచ్చేశాయి. వచ్చే ఏడాది ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది దీపావళి పండుగ వేళ క్రాకర్స్‌ను క్యాష్ చేసుకునేందకు రాజకీయ నేతల ఫోటోలు, పేర్లతో అట్టలపై ముద్రించి సొమ్ము చేసుకుంటున్నారు.ఈ తరహాలోనే ప్రకాశంజిల్లా జరుగుమల్లి మండలంలోని ఓ చిన్న గ్రామం కామేపల్లిలో సైతం క్రాకర్స్ దుకాణంలో వివిధ పార్టీ నాయకుల చిత్రాలతో కనువిందు చేస్తున్నాయి. ఆయా రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు తమ అభిమాన నాయకుడి ఫోటో ముద్రించిన క్రాకర్స్‌ను కొనుగోలు చేస్తుండటంతో వ్యాపారుల పంట పండిందనే చెప్పాలి.రాజకీయ నేతలు, సెలబ్రిటీల పేర్లు పెట్టి క్రాకర్స్‌ను అమ్ముకోవడం ఇప్పటికిప్పుడు వచ్చిన ట్రెండేమీ కాదు. ఇప్పటికే ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రధాని మోడీ ఫోటో ముద్రించిన క్రాకర్స్ హల్‌చల్ చేస్తున్నాయి. ప్యాకేట్లపై 'మేడ్ ఇన్ ఇండియా' అన్న ట్యాగ్‌ని కూడా ముంద్రించి బీజేపీ కార్యకర్తలను ఆకర్షిస్తున్నారు.ఇదే తరహాలో ఏపీలో కూడా క్రాకర్స్ అట్టలపై సీఎం వైయస్ జగన్, వైయస్‌ఆర్, ఎన్టీఆర్, పవన్ కళ్యాణ్ ఫోటోలను ముద్రించి అమ్మేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఫోటో పెట్టిన క్రాకర్స్ పెట్టెలపై జనసేన రాజకీయపార్టీ పేరు కూడా ముద్రంచారు.

# అక్కడ అలా... ఇక్కడ ఇలా

విజయవాడ, నవంబర్ 12, :ఏ రాష్ట్రంలోనైనా ఎన్నికలు జరుగుతుంటే, సందడంతా ఆ ప్రాంతంలోనే ఉంటుంది. రాజకీయ పార్టీలు, వాటి అభిమానులు, మిత్రపక్షాలు ఓ ప్రచ్ఛన్న యుద్ధం చేస్తుంటాయి.. ఒకప్పుడైతే మీడియా ప్రభావం ఓటర్లపై అంతో ఇంతో ఉండేది. ఇప్పుడు సోషల్ మీడియా జనం అభిప్రాయాలను ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తోంది. ట్విటర్, యూట్యూబ్, వాట్సప్, ఇన్‌స్టాగ్రాముల్లో కూడా ఎన్నికల సంగ్రామం జరుగుతోంది.తెలంగాణలో కూడా యుద్ధ వాతావరణమే కనిపిస్తోంది. ట్విస్ట్ ఏంటంటే, తెలంగాణ ఓటర్లను ఇన్‌ఫ్లుయెన్స్ చేయడానికి ఆంధ్ర పార్టీలు ప్రయత్నించడం. తెలంగాణ బరిలో నిలిచిన మూడు ప్రధాన పార్టీలకు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మూడు పార్టీలు మద్దతు ప్రకటిస్తున్నాయి. బీజేపీకు జనసేన బాహాటంగా మద్దతు పలుకుతోంది. పొత్తులో భాగంగా ఓ తొమ్మిది అసెంబ్లీ సీట్లను కమలం పార్టీ జనసేనకు కేటాయించింది. కాబట్టి వాళ్ల మధ్య అగ్రిమెంట్ అధికారికమే.తెలంగాణలో కాంగ్రెస్ గెలవాలని తెలుగుదేశం బలంగా కోరుకుంటోంది. దీనివల్ల ఏపీలో.. కేసుల ప్రవాహంలో కొట్టుకుపోతున్న తమకు కాస్తయినా ఊతం దొరుకుతుందని, ఆ పార్టీ అధినేత భావిస్తున్నారు. 'ఏమో గుర్రం ఎగరవచ్చు' అన్నట్లు రేపు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఢల్లీ?లో మళ్లీ చక్రం తిప్పవచ్చని ఆ పార్టీ వర్గాలు గంపెడాఆశలు పెట్టుకున్నాయి. అక్కడ తెలుగుదేశం పోటీ చేయకపోవడానికి ఇది కూడా ఓ కారణమని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఆంధ్ర సెటిలర్ల ఓట్లన్నీ కాంగ్రెస్‌కి బదిలీ చేయడానికి అక్కడ, ఇక్కడి చంద్రబాబు అభిమానులు ప్రయత్నిస్తున్నారు.ఇక 2019 ఎన్నికల్లో చంద్రబాబుకు దిమ్మతిరిగే 'రిటర్న్ గిఫ్ట్' ఇచ్చిన బీఆర్‌ఎస్ రుణం తీర్చుకోడానికి వైసీపీ కూడా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఒకే బాణానికి రెండు పక్షులన్నట్లు, అక్కడ కేసీయార్‌ను గెలిపించడం, తెలుగుదేశాన్ని మరోసారి చావుదెబ్బ కొట్టడం అనే లక్ష్యాలుగా జగన్ పార్టీ పావులు కదుపుతోంది. ఈ ప్రభావం సోషల్ మీడియాలో స్పష్టంగా కనిపిస్తోంది. ఆంధ్రలోని మూడు పార్టీలు, తెలంగాణలోని మూడు పార్టీలకు పరోక్షంగా మద్దతిస్తూ, ఎన్నికల వేడిని మరింత రగిలిస్తున్నాయి.

## 200 రోజులు పూర్తిచేసుకున్న అన్నా క్యాంటీన్

శ్రీకాకుళం ప్రజాపాలన ప్రతినిధి: పేద ప్రజలు ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ప్రారంభించింది. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్నా క్యాంటీన్లు మూసివేయడంతో పేద ప్రజలు ఆకలితో అలమటించి పోతుంటే శ్రీకాకుళం జిల్లా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గొండు శంకర్ మానవతా దృక్పథంతో తిరిగి అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. 200 రోజులు పేదల ఆకలి తీర్చే మహత్తర కార్యక్రమాన్ని శంకర్ ప్రారంభించారు. కేవలం రాజకీయమే కాదు, ప్రజల బాగోగుల కోసం పాటుపడే నాయకుడుగా ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. సేవే పరమావధిగా, ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకునే వాడే నాయకుడు అటువంటి నాయకుడు గా నియోజకవర్గంలో ప్రజల గుండెల్లో సముచిత స్థానాన్ని పొందుతున్నారు. ఎవరు చేయలేని సాహసాన్ని, తెలుగుదేశం పార్టీ అభిమానాన్ని చాటుకుంటూ, పేదల కడుపులు నింపుతున్నారు. 200 రోజులు పూర్తయిన సందర్భంగా గొండు శంకర్ ఆధ్వర్యంలో ర్యాలీగా పాత బస్టాండ్ నుంచి ఏడు రోడ్లు జంక్షన్ వరకు జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి 200 రోజులు పూర్తి చేసుకునే కార్యక్రమాన్ని జరిపారు. శంకర్ చేతుల మీదుగా పేదలకు భోజనాలు వడ్డించి ఈ కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శంకర్ మాట్లాడుతూ, ఎందరో పేద ప్రజలు కడుపులు నింపే అన్నా క్యాంటీన్లు ఇప్పుడున్న ప్రభుత్వం ఎత్తివేయడంతో ఎందరో వీధిన పడ్డారని, వారిని ఆదుకోవాలని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించానని, ప్రజలు మనస్ఫూర్తిగా భోజనం చేస్తున్నారని, ఇది ఎంతో ఆత్మ సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా పదవి బాధ్యతలు తీసుకున్న తర్వాత మళ్లీ రాష్ట్రంలో అన్న క్యాంటీన్ పునః ప్రారంభోత్సవం జరుగుతుందని ఆయురారోగ్యాలతో మళ్ళీ సీఎం పదవి అలంకరిస్తారని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వచ్చినంతవరకు ఈ క్యాంటీన్ కొనసాగుతుందని ,అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీధిబాలలతో కలిసి మంత్రి దీపావళి



విశాఖపట్టణం, నవంబర్ 12,:ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మంచి మనసు చాటుకున్నారు. స్థానిక పోలీస్ బ్యారెక్స్‌లోని చిన్నారులతో కలిసి శుక్రవారం దీపావళి సంబరాలు జరుపుకొన్నారు. చిన్నారులకు క్రాకర్స్ పంచి పెట్టారు. విజయ్ ధరణ్, సిమ్రాన్ హీరో, హీరోయిన్లుగా అరుణ శ్రీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌లో గణపతి రెడ్డి నిర్మాతగా వీజే కన్నా డైరెక్షన్లో రూపుదిద్దుకున్న అన్వేషి సినిమా ఈనెల 17వ తేదీన విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మంత్రి అమర్‌నాథ్‌ను శుక్రవారం కలిసి పాపా హోమ్ లోని వీధి బాలలతో దీపావళి సంబరాలు జరుపుకునేందుకు ఆహ్వానించారు. వారి ఆహ్వానాన్ని మంత్రి అంగీకరించారు. వారితో పాటు పాపా హోమ్‌కు వెళ్లి సంబరాలు జరుపుకొన్న అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ.. ఈ చిత్ర యూనిట్ అనేక కష్టనష్టాలకు ఓర్చి మారేడుమిల్లి తదితర అటవీ ప్రాంతాలలో అన్వేషి అనే సస్పెన్స్ థ్రిల్లర్ మూవీని నిర్మించిందని చెప్పారు. సినిమా నిర్మాణానికి అయిన ఖర్చు కన్నా, పబ్లిసిటీకి ఎక్కువ ఖర్చు పెడుతున్న ఈ కాలంలో ఈ చిత్ర యూనిట్ అనాథ బాలలలో వెలుగు నింపడం కోసం పాప హోంలో చిన్నారులతో దీపావళి సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. ఈ చిత్రం విజయవంతం కావాలని కూడా మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాపా హోం వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.గతంలోను మంత్రి అమర్‌నాథ్ తనలో మానవత్వాన్ని చాటుకున్నారు. బుచ్చయ్యపేట మండలం రాజాం గ్రామానికి చెందిన పినపోలు నాగేశ్వరరావు, అతని తమ్ముని కుమారుడు సంజయ్ బైక్ మీద విశాఖ వైపు వెళ్తుండగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న అల్యూమినియం రైలింగ్ ని ఢీ కొట్టింది. దీంతో కింద పడటంతో వీరిద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. నాగేశ్వరరావుకు తలతో సహా పలు చోట్ల గాయాలు కావడంతో తీవ్ర రక్తస్రావం అయింది. సంజయ్ అనే బాలుడు సుమారు 10 సంవత్సరాల వయసు ఉంటుంది. అతడికి కూడా తీవ్ర రక్తస్రావంతో రోడ్డు మీద పడి ఉన్నారు. ఆ సమయంలో మంత్రి అమర్నాథ్ అనకాపల్లి నియోజకవర్గంలో కార్యక్రమాలు ముగించుకుని విశాఖపట్నం వస్తుండగా.. రోడ్డు పక్కన రక్తమోడుతూ కనిపించిన వీరిద్దరిని చూసి.. వాహనం దిగి వెంటనే తన కాన్వాయ్ లో ఉన్న ఒక వాహనంలో క్షతగాత్రులను ఎక్కించి, పోలీసుల సహాయంతో వారిని లంకెలపాలెం సీహెచ్సీకి తరలించారు.గాయపడిన ఇద్దరికి లంకెలపాలెం సీహెచ్సీలో ప్రాథమిక చికిత్స చేశారు. అక్కడి నుంచి రెండు అంబులెన్స్ లను కూడా ఆసుపత్రికి పంపించి క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నంకు పంపించాలని వైద్యాధికారులను మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదేశించారు. తీవ్ర గాయాలైన నాగేశ్వరరావు, సంజయ్ ప్రస్తుతం విశాఖ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స తీసుకుంటున్నారు.

# దారిమళ్లుతున్న పోలవరం మట్టి..!



ఏలూరు, నవంబర్ 12, :ఏపీలో అధికార పార్టీ నేతల అక్రమాలు, అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. అక్రమ రిజిస్ట్రేషన్ల స్కాం ను స్వయంగా వైసీపీ నేతే బయటపెట్టగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పదిమందిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ అక్రమ రిజిస్ట్రేషన్లే కాదు.. అక్రమ మైనింగ్, అక్రమ ఇసుక రవాణా, అక్రమంగా మట్టి తవ్వకాలు, అనుమతులు లేకుండానే కొండలను పిండిచేసి తవ్వేయడం ఇలా ఎన్నో అక్రమాలు వైసీపీ సర్కార్ అండతో వైసీపీ నేతలు పాల్పడుతున్న సంఘటనలు వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రాత్రికి రాత్రి పోలవరం కుడికాలువను తవ్వుకొని మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న వైనాన్ని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం సీనియర్ నేత చింతమనేని ప్రభాకర్ తన అనుచరులతో కలిసి బట్టబయలు చేశారు. దెందులూరు నియోజకవర్గంలో పలు చోట్ల రాత్రయితే చాలు వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో చీకటి వ్యాపారం మొదలవుతుందన్న ఆరోపణలున్నాయి. ప్రతి రోజూ రాత్రి 10 గంటల తర్వాత మొదలయ్యే ఈ అక్రమ మైనింగ్ వ్యవహారం ఉదయం 6 గంటల వరకూ సాగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ చీకటి వ్యాపారంలో భాగంగానే గత కొంత కాలంగా పెదవేగి మండలంలో పలు చోట్ల రాత్రిపూట పోలవరం కుడికాలను తవ్వుకొని యథేచ్ఛగా మట్టిని అమ్ముకుంటున్నారని చెబుతున్నారు. రాత్రి కూడా మట్టి మాఫియా లారీలు, జేసీబీలతో పోలవరం కుడి కాలువను తవ్వేస్తుంటే.. స్థానిక టీడీపీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే చింతమనేనికి సమాచారం ఇచ్చారు. తన అనుచరులు, గ్రామస్థులతో పోలవరం కాలువ వద్దకు చేరుకున్న చింతమనేని తవ్వకాలను అడ్డుకున్నారు. దీంతో మా వాహనాలే ఆపుతారా అంటూ వైసీపీ నాయకులు రెచ్చిపోయి దుర్భాషలాడారు. మట్టి మాఫియాపై అర్ధరాతి అధికారులకు పోలీసులకు సమాచారం ఇచ్చినా వారు స్పందించలేదు. దీంతో గ్రామస్థులు, టీడీపీ కార్యకర్తలు సహా చింతమనేని తెల్లవారే వరకూ అక్కడే వేచి ఉన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో మొత్తం తొమ్మిది టిప్పర్లు, రెండు జేసీబీలు, రెండు ట్రాక్టర్లు సీజ్ చేసి పెదవేగి పోలీస్ స్టేషన్ కి తరలించారు. పెదవేగి మండలంలో ఈ అక్రమ తవ్వకాలు ఈనాటివేమీ కాదు. గత ఏడాది జనవరి లోనే పోలవరం కుడి కాలువ అక్రమ తవ్వకాలను చింతమనేని వెలుగులోకి తెచ్చారు. పగటి సమయంలో మీడియాను తీసుకెళ్లి మట్టి తవ్విన ప్రాంతాలను చూపించారు. అక్రమ తవ్వకాలపై రెవెన్యూ అధికారులు, పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. కానీ అప్పటి నుండి అధికారుల నుండి ఎలాంటి చర్యలూ లేవు. ఈ ఏడాదిన్నరగా తెగ రెచ్చిపోయిన వైసీపీ మట్టి బకాసురులు యథేచ్ఛగా రాత్రిళ్ళు కాలువను తవ్వేస్తున్నారు. స్థానికులు, గ్రామస్థులు ఇదే విషయంపై ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలోనే వైసీపీ నేతలు ఈ మైనింగ్ మాఫియాకు తెగబడుతున్నాయనీ, ఆ కారణంగానే అధికారులు, పోలీసులు ఈ వ్యవహారాన్ని చూసీ చూడనట్లు వదిలేస్తున్నారని స్థానికులు అంటున్నారు. అయితే ఇప్పుడు తవ్వకాలు జరుగుతుండగానే చింతమనేని ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి తెలుగుదేశం పట్టుకోవడంతో ఇక తప్పక అధికారులు వాహనాలను సీజ్ చేశారని అంటున్నారు. కాగా అక్రమ తవ్వకాలను అడ్డుకున్న చింతమనేని, గ్రామస్థులపై వైసీపీ నేతలు తీవ్ర దుర్భాషలకు దిగారు. ఇదంతా మీడియా కవర్ చేస్తున్నా.. వీడియో రికార్డ్ అవుతున్నా లెక్క చేయని వైసీపీ నేతలు ఇష్టారాజ్యంగా ప్రవర్తించారు.

పెదవేగి మండలంలో అక్రమ తవ్వకాలు, వైసీపీ నేతల దౌర్జన్యాలు అంటూ చింతమనేని సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించిన వీడియో ను పోస్ట్ చేయగా.. అది వైరల్ అయ్యింది. ఏపీలో జగన్ మోహన్ రెడ్డి పాలనలో వైసీపీ నేతలు ఎంతగా అక్రమాలకు పాల్పడుతు న్నారో ఈ వీడియో మరోసారి కళ్లకు కట్టిందని నెటిజన్లు పేర్కొంటున్నా రు. అలాగే యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతూ ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలకు కూడా వెనకాడకుండా బరితెగించడంపై ప్రజలు విస్తుపోతున్నారు. ఇలాంటి జగన్ పాలన ఇంకానా వద్దు వద్దు అంటున్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ అంటూ వైసీపీ చేపట్టిన కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ.. ఏపీ డోంట్ నీడ్ జగన్ అంటూ రిటార్డ్ ఇస్తున్నారు.

## దోపిడీకి ప్రయత్నించిన ఐదుగురు దొంగలు అరెస్టు

తణుకు ప్రజాపాలన ప్రతినిధి: కత్తి, బొమ్మ తుపాకీతో బెదిరించి దోపిడీ చేయబోయిన ఉత్తరప్రదేశ్ కు చెందిన ఐదుగురు దొంగలను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. తణుకు మండలం వేల్పూరు బాలాజీ నగర్లోని ఓ ఇంట్లో దోపిడీకి ప్రయత్నించిన మహమ్మద్ సాదిక్, ఉస్మాన్, షాహి అలం, మహమ్మద్ హర్షద్లతో పాటు బాల నేరస్థుడిని దువ్వ గ్రామంలోని ఒక నివాసంలో ఉండగా అరెస్టు చేశారు. ఈ మేరకు తాడేపల్లిగూడెం శరత్ రాజ్ కుమార్, సీఐ ఆంజనేయులు వివరాలు వెల్లడించారు...






















# టపాసులు టర్నోవర్ 6700 కోట్లు



చెన్నై, నవంబర్ 12, :దీపావళి అనగానే ముందుగా ప్రస్తావన కొచ్చేది టపాసులు. చిన్న, పెద్దా, ఆ మతం ఈ మతం అన్న తేడా లేకుండా టపాసులు కాల్చి సరదాగా గడపడం ఆనవాయితీ. టపాసులు ఏడాదిలో ఒక్కసారి ఒకటి రెండు గంటల్లోపు కాల్చేసి అంతటితో సరదా తీరిపోతుంది. కానీ ఏడాదిలో ఒక్కరోజు పండుగ కోసం 11 నెలల పాటు లక్షలాది మంది కార్మికుల శ్రమ, వేల కోట్ల టర్నోవర్ ఉంటుంది. దేశంలో అతిపెద్ద బాణసంచా పరిశ్రమ తమిళనాడు లోని శివకాశి కేంద్రంగా నడుస్తోంది. శివకాశి.. భారతదేశంలో మూడు కాశీలు ఉన్నాయి. ఉత్తరాదిన ఉన్న వారణసిగా పిలిచే కాశీ ఒకటైతే, దక్షిణాదిన టెన్ కాశి, శివకాశి. 1400 ఏట ఇక్కడ కాశి నుంచి శివలింగాన్ని తీసుకొచ్చి శివన్ ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడ శతాబ్దం క్రితం కరువు విలయతాండవం ఆడుతున్న రోజుల్లో అక్కడనున్న వ్యాపారులు బాణసంచా పరిశ్రమను ప్రారంభించారు. తొలుత స్టార్ మ్యాచ్ బాక్స్ సంస్థ పేరుతో అగ్గిపెట్టెలు తయారీ మొదలుపెట్టారు. ఆ తర్వాత దీపావళికి ఉపయోగించే టపాసులు తయారు చేయడం మొదలు పెట్టారు. తొలి ఏడాదిలోనే పదివేల మందికి ఉపాధి అందింది. అలా ప్రతీ ఏటా ఒక్కో సంస్థ పెరుగుతూ 650కి పైగా బాణసంచా పరిశ్రమలు ఏర్పడ్డాయి. ఇక అనుమతులు లేకుండా నడుస్తున్న పరిశ్రమల సంఖ్య నాలుగు వందలకు పైమాటే. దీపావళి జరిగే నెల రోజుల ముందు ఉత్పత్తి జరగదు. ఈ నెల రోజులపాటు కేవలం ట్రేడింగ్ మాత్రమే జరుగుతుంది. దీపావళి పండుగ అయిన వారం రోజుల తర్వాత మళ్లీ పరిశ్రమలు ఉత్పత్తులను మొదలుపెడతాయి. ఏడాదిలో 11 నెలల పాటు టపాసుల తయారీ జరుగుతూనే ఉంటుంది. శివకాశి పరిసర ప్రాంతాల్లో ఉన్న వెయ్యికి పైగా పరాశ్రమల్లో 3 లక్షల మంది ఉపాధి పొందితున్నారు. కేవలం ఏడాదిలో ఒక్క రోజు మాత్రమే ఉపయోగించే సామగ్రి కోసం ఇంత మొత్తంలో ఉపాధి మరే రంగంలోనూ చూడలేం. ఇక పరోక్షంగా ఈ రంగంపై లక్షకు పైగా ఉపాధి పొందుతున్నారు. శివకాశి పరిసరాల్లో ఉన్న సుమారు 60 గ్రామాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలతో కేవలం ఈ పరిశ్రమల మీదే ఆధారపడి జీవిన్తుంటారు. ఇంతమంది పనిచేసే బాణసంచా శివకాశి మార్కెట్ 2022 టర్నోవర్ ఎంతో తెలుసా.. అక్షరాలా 6 వేల కోట్లు ఈ ఏడాది 6700 కోట్లుగా లెక్క తేలింది. కోవిడ్ కారణంగా గత మూడేళ్ల నష్టాలను చూసిన శివకాశి ఇండస్ట్రీ ఇప్పుడిప్పుడే ఊపందుకుంటోంది. ఇది కూడా కేవలం దీపావళి ముందుగా నెల రోజులపాటు జరిగే మార్కెట్ మాత్రమే. ఇక ఉత్సవాలు, ఎన్నికల సభలు, ఇతరత్రా వేడుకల్లో వాడే బాణసంచా మార్కెట్ సుమారు మూడు వందల కోట్లు ఉంటుంది. ఇది ఏడాది పొడవునా జరిగే చిల్లర వ్యాపారంగా స్థానిక పరిశ్రమ నిర్వాహకులు చెబుతుంటారు. ఇక అక్కడ తయారై దేశం నలుమూలల తరలించేందుకు ట్రాన్స్‌పోర్ట్, దీపావళి సందర్భంగా మార్కెట్‌లో అమ్మకాలు.. ఆ టర్నోవర్ రెండింతలు దాటుతుంది. ఉదాహరణకు ఎమ్ఆర్‌పీ ధరతో పోలిస్తే శివకాశిలో ఒక టపాసు ధర పదింతలు తక్కువ , 50 ఎతీజూ అయితే అక్కడ 5 రూపాయలకే విక్రయిస్తారు. సో ఈ లెక్కన దీవాలి టపాసుల టర్నోవర్ ఏ స్థాయిలో ఉందో చెప్పక్కర్లేదు.

# నూతనంగా ఏర్పడిన తగరపువలస ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి వేడుకలు

**ముఖ్య అతిథిగా ఎంపీపీ వాసు రాజు**





భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 13: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం తగరపువలస ప్రెస్ క్లబ్ లో నూతనంగా కార్యవర్గం ఎన్నిక కాగా ఆనందంతో ఘనంగా దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీపీ వాసు రాజు హాజరైన శుభ సందర్భమున కార్యవర్గం అతిథికి సాలువ వేసి సన్మానించారు. అనంతరం ఎంపీపీ వాసు రాజు మాట్లాడుతూ... జర్నలిస్ట్ అంటే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే యోధుడిలా పరిష్కారం దిశగా అతని రాతలు ఉండాలని తెలిపారు. ఏ రాజకీయ నాయకుడైన తప్పు చేస్తే నిర్భయంగా, పత్రిక ప్రకరణ ద్వారా తెలియపరచాలన్నారు అప్పుడే మీరు చేసే వృత్తికి న్యాయం చేసిన వాళ్ల అవతారని తెలిపారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు డీజే. మోహన్,రంగా, శ్రీనివాసరెడ్డి,చిరంజీవి,వెంకట్,గణపతి రావు, అప్పలరాజు,రోజాలను కొత్త కార్యవర్గంన్ని సన్మానించి ఏ పార్టీ కార్యకర్తలైనా లేదా పదవుల్లో ఉన్న నాయకులైన మీ వాళ్ళనే మా యొక్క స్థితిగతులు గాని మా నడవడికను గాని ప్రజల వద్దకు చేరవస్తాన మిమ్మల్ని ఈ సందర్భంగా సత్కరించుకోవడం చాలా సంతోషమని అదే విధంగా మీము ఏదైనా తప్పు చేస్తే మా తప్పును ఎత్తిపుచ్చి పలువురికి మాచే మంచి చేయాలని పారితప్పించే మీరు ఇవ్వాల కుటుంబ సభ్యులతో సంతోషంగా పండగ జరుపుకోవాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కార్యవర్గం జర్నలిస్టులు సభ్యులు ,జయంత్,ఈశ్వర్ కుమార్, సుత్తి శ్రీను, ఆదిరాజు,అప్పల రెడ్డి త్రిమూర్తులు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మహాసభల పోస్టర్లు ఆవిష్కరణ



నూజివీడు, నవంబర్ 13, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలం పల్లెర్లమూడి శివారు శోభనాపురం గ్రామంలో సిపిఎం మహాసభల పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ఎండగట్టకుండా, అన్ని రాజకీయ పార్టీలు కేంద్రానికి వత్తాసు పలకటం దారుణం అన్నారు. నవరత్నాల పేరిట పరిపాలన కొనసాగిస్తున్న జగన్ ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారాలను వేస్తూ ప్రజా కంటకంగా తయారయ్యిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసనలు, ఆందోళనలు చేపడితే అణచివేసే దిశగా పోలీసు యంత్రాంగాన్ని వినియోగించి అక్రమ అరెస్టులకు తెగ పడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు అందించకపోవడంతో రైతులు అపార నష్టాలు చవిచూస్తున్నట్లు చెప్పారు. మహిళలు, దళితులు, బలహీన వర్గాలకు పూర్తిగా రక్షణ కరువైందని వాపోయారు. సమస్యల పరిష్కారాన్ని చూపమంటే నవరత్నాలు జపం చేస్తున్న జగన్ పాలనకు చరమగీతం తప్పదన్నారు. ప్రజా హక్కుల పరిరక్షణకు సిపిఎం మాత్రమే కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా సిపిఎం దిశానిర్దేశం చేస్తుందని, ఈనెల 15వ తేదీన విజయవాడలో జరుప తలపెట్టిన బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఘంటా పాపారావు, బోయపాటి గోవర్ధన రావు, గరికముక్కు ముత్యాలు, రమణమ్మ పాల్గొన్నారు.

# ఇరకాటంలో టీడీపీ..

నెల్లూరు, నవంబర్ 12, :తెలంగాణ పొలిటికల్ స్క్రీన్ భగభగమంటోంది. ఆ తాలూకూ సెగ ఏపీలో టీడీపీకి భరించలేనంత మంట పుట్టిస్తోందట. అసలు పోటీలో లేకున్నా? ఈ సెగేంటి? ఈ గోలేంటి? ఇదెక్కడి సమస్య అని సణుక్కుంటున్నారట ఆ పార్టీ నాయకులు. ఏపీలో టీడీపీ-జనసేన కలిసి నడుస్తున్నాయి. బీజేపీని కూడా కలుపుకుని వెళ్లాలనే ప్రతిపాదనలు బలంగా వస్తున్నా.. అది తమకు నష్టమే తప్ప వీసమెత్తు లాభం లేదనేది మెజార్టీ టీడీపీ నేతల భావన. దాదాపు పార్టీ అధినాయకత్వం కూడా అదే ఆలోచనతో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామ క్రమంలోనే.. మధ్యే మార్గంగా తెలంగాణ ఎలక్షన్ రేసు నుంచి తప్పుకుని చేతులు దులిపేసుకుంది టీడీపీ. ఆ ఫలితాలు ఎలా ఉన్నా.. విజయం ఎవరిని వరించినా.. పక్క రాష్ట్రం ప్రభావం తమ మీద ఏ మాత్రం పడదని లెక్కలేసుకుంటూ ఊపిరి తీసుకుంది. అయితే.. అదే సమయంలో మిత్రపక్షం జనసేన తెలంగాణలో చేస్తున్న రాజకీయం ఇప్పుడు ఏపీలో తమ మెడకు చుట్టుకుంటుందేమోనన్న డౌటనుమానాలు పెరుగుతున్నాయట టీడీపీ నేతలకు. ఏపీలో మిత్రపక్షం జనసేనకు తెలంగాణలో బీజేపీతో పొత్తులో ఉంది. అందులో భాగంగానే ఎనిమిది స్థానాల్లో పోటీ చేస్తోంది ఆ పార్టీ. ఇటు ప్రధాని పాల్గొన్న సభలో ఆయనతో పాటు పవన్ కళ్యాణ్ వేదిక పంచుకున్నారు కూడా. పవన్ తమతో ఉన్నారని మోడీ సైతం చెప్పారు. ఈ రాజకీయమంతా.. తెలంగాణ వరకు బాగానే ఉంటుంది. కానీ ఏపీకి వచ్చేసరికి పరిస్థితేంటనే చర్చ ఇప్పుడు టీడీపీ వర్గాల్లో జరుగుతోంది. ఏపీలో బీజేపీని కలుపుకోకుండా ఎన్నికలకు వెళ్తేనే బెటరని చాలా మంది టీడీపీ నేతలు భావిస్తున్నారు. ఈ సమయంలో బీజేపీ-జనసేన లవ్ స్టోరీకి ఎలాంటి సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోందట. అక్కడ అలా. ఇక్కడ ఇలా అంటూ రాజకీయ ప్రత్యర్థులు జనసేనను టార్గెట్ చేసుకునే క్రమంలో తాము కూడా సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని కంగారు పడుతున్నారట సైకిల్ పార్టీ నేతలు. ఇప్పటికే వైసీపీ వర్గాలు ఇదే అంశంపై అటు జనసేనను.. ఇటు టీడీపీని విమర్శిస్తూనే ఉన్నాయి. బీజేపీతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుని టీడీపీ, జనసేన రాజకీయం చేస్తున్నాయనే విమర్శలకు తెలంగాణలో జనసేన రాజకీయం ఆస్కారం ఇచ్చినట్టు అవుతోందనేది టీడీపీ వర్గాల భావన. అలాగని.. బీజేపీతో కూటమి కట్టి ఏపీలో ఎన్నికలకు వెళ్తే అది మరింత ఇబ్బందులను సృష్టించే వ్యవహారం అవుతుందన్న భయం పెరుగుతోంది. చంద్రబాబు జైలుకెళ్లడానికి జగన్ ఎంత కారణమో.. బీజేపీ కూడా అంతే కారణమనే భావన టీడీపీ కేడరులో బలంగా నాటుకు పోయింది. ఈ పరిస్థితుల్లో బీజేపీతో వెళ్లేందుకు ఏ ఒక్కరు కూడా ఇష్టపడని పరిస్థితి. పోనీ కేడర్ విషయం పక్కన పెట్టినా.. ప్రజల్లో బీజేపీకి ఏమైనా సానుకూలత ఉందా..? అంటే అదీ లేదు. దీంతో కాషాయ పార్టీతో కలిస్తే.. నష్టం బోల్డంత.. లాభం కూసింత అన్నట్టుగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. దీంతో కౌంటర్ ఏమివ్వాలా..? అని ఎంత ఆలోచించుకున్నా? బుర్రకు ఏం ఐడియా తట్టడం లేదట. దీంతో కాలమే సమాధానం చెబుతుందంటూ నిర్వేదంతో ఉన్నారట కొందరు టీడీపీ నేతలు. మరి తెలంగాణలో జనసేన-బీజేపీ లవ్ స్టోరీ ఏపీలో ఏ మలుపు తిరుగుతుందో చూడాలి.

# మునేటీలో యువకులు మృతి చెందటం అత్యంత బాధాకరం: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



కంచికచర్ల నవంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి: మండ లంలోని కీసర మునేటీలో ఐతవరం గ్రామానికి చెంది న 8 మంది సరదాగా ఈతకు వెళ్లి నీటిలో స్నానానికి దిగారు. వారిలో ఐదుగురు యువకులు ప్రమాదవశా త్తు గల్లంతవ్వగామిగిలిన వారు కేకలు వేయడంతో వెంటనే అప్రమత్తమైన స్థానికులు, పోలీసు సహకారం తో గాలింపు చర్యలు చేపట్టి, వారిని బయటకు తీయ గా అప్పటికే ముగ్గురు మృతి చెందారు. అపస్మారక స్థితిలో ఉన్న ఇద్దరిని నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతిదేహాలను ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ సందర్శించి ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ ముగిసిన మొదటి రోజు ఇటువంటి ఘటన జరగటం చాలా బాధాకరమని. ఎంతో భవిష్య త్తు గల ముగ్గురు యువకులు మృతి చెందడాన్ని జీ ర్ణించుకోలేకపోతున్నామన్నారు. కీసరలో మునేరు చా లా ప్రమాదకరంగా ఉందని ప్రవాహం కారణంగా నీటి లో గుంతలు ఎక్కడెక్కడ ఉన్నాయో అర్థం కాని స్థితి లో యువకులు ఈతకు దిగి చనిపోతున్నారని ఆవేద న వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులను ఆ దుకునేలా ప్రభుత్వం నుండి సహాయం అందించడా నికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఎవరు కూడా ము నేటీలో దిగి ప్రాణాలు కోల్పోవద్దని ఈత రాని వారు నీటిలో స్నానానికి దిగొద్దని ఇటువంటి ఘటనలు పు నరావృతం కాకుండా అందరూ సహకరించాలన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారు లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరు లు పాల్గొన్నారు

# పుష్పను మించి స్మగ్లింగ్

తిరుపతి, నవంబర్ 12, :ఎర్రచందనానికి కేరాఫ్ శేషాచలం అడవులు.. ఎంతో విలువైన ఈ ఎర్రచందనం దుంగలు కొట్టి స్మగ్లింగ్ చేయాలంటే.. ఎక్కడో డీప్ ఫారెస్టులోకి స్మగ్లర్ల ముఠాలు వెళ్లేవి. కానీ స్మగ్లర్లు ఇప్పుడు బాగా అభివృద్ధి చెందారు. నేరుగా తిరుమల ఘాట్‌రోడ్ లోనే ఆ పని పూర్తి చేస్తున్నారు. పొరపాటున ఎవరికైనా తెలియక.. పోలీసులు పట్టుకుంటే చూసీ చూడనట్లుగా వదిలేయాల్సి ఉంటుంది. పొరపాటున తెలియని వారు పట్టుకున్నప్పుడు.. అదేమీ పెద్ద విషయం కాదన్నట్లుగా వదిలేస్తున్నారు. తిరుమల ఘాట్ రోడ్ నుంచి వస్తున్న వాహనంలో ఎర్ర చందనం దుంగలు ఉన్నాయి. పోలీసులు పట్టుకున్నారు. అలా ఎన్నో సార్లు తీసుకెళ్లాం.. అది మా రాచబాట ఎవరు ఆపుతారనుకున్నారో కానీ? ఆ స్మగ్లర్‌కు ఇబ్బంది ఎదురైంది. ఈ ప్రోటోకాల్ తెలియని పోలీస్ ఎవరో ఆపారు. దుంగలు బయటపడ్డాయి. అయితే ఘాట్‌రోడ్డు మీదుగా ఎర్రచందనం తరలిపోతున్నట్లు మీడియాకు సమాచారం అందింది. దీంతో మీడియా అంతా అక్కడ వాలిపోయింది. అప్రమత్తమైన పోలీసులు విధిలేక పట్టుకున్న వాహనం స్టేషన్‌కు తరలించారు. అయితే, 24 గంటల పాటుకేసుపెట్టలేదు. దుంగల వాహనాన్ని కూడా మాయం చేశారు. గగ్గోలు రేగే సరికి.. కేసు పెట్టారు. నేరుగా తిరుమల ఘాట్ రోడ్ లో ఎర్ర చందనం దుంగల స్మగ్లింగ్ అంటే.. ఎంత పెద్ద ముఠా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఆ ముఠా వెనుక కూడా అంతే పెద్ద నెట్‌వర్క్, నేతలు ఉంటారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయినా అదేదో చిన్న విషయం అన్నట్లుగా వదిలేశారు. పోలీసులు కూడా అంతే ఉన్నారు. దొంగల జోలికి వెళ్తే తమకు సమస్యలు ఎదురవుతాయని భయపడుతున్నారు.

టీడీపీ పాలనలో గగ్గోలు..

టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎర్రచందనం స్మగ్లింగ్‌పై వైసీపీ నేతలు గగ్గోలు పెట్టారు. ప్రభుత్వమే స్మగ్లింగ్‌ను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. కానీ, ఇప్పుడు వైసీపీనే అధికారంలో ఉంది. నేరుగా తిరుమల ఘాట్‌రోడ్డు మీదుగానే రెడ్ శాండల్ రవాణా అవుతోంది. అయినా.. పాలకులు స్పందించడం లేదు. కనీసం పట్టించుకోవడం లేదు. తమకు ఏమీ తెలియదు అన్నట్లు వ్యవహరించడం అనేక సందేహాలకు తావిస్తోంది.

# ప్రభుత్వ నిర్లక్ష్యం ఖరీదు మూడు ప్రాణాలు: బిజెపి నాయకులు తొర్లికొండ సీతారామయ్య



నందిగామ నవంబర్ 13 ప్రజాపాలనప్రతినిధిప్రభుత్వ నిర్లక్ష్యానికి కొంతమంది వ్యక్తుల ధన దాహానికి నంది గామ నియోజకవర్గంలో కృష్ణ మునేటి నదులలో యువత బలవుతోందని భారతీయ జనతా పార్టీ నా యకులు నియోజకవర్గ కన్వీనర్ శ్రీ తొర్లికొండ కొం డ సీతారామయ్య కేదార్నాథ్ శర్మ ఆవేదన వ్యక్తం చే శా రు సెలవులు వస్తున్నాయని చెప్పి తెలిసి స్కూలు పి ల్లలు కాలేజీ పిల్లలు సంతోషం కోసం ఎటైనా తిరు గు తారని తెలిసిన నదీ ప్రాంతాలలో రక్షణ ఏర్పాటు చే యకపోవడం శోచనీయం నదీగర్భంలో ఇష్టం వచ్చి న ట్టుగా ఇసుక తోడి గుంటలు ఏర్పాటు చేస్తున్న స్వా ర్థ పరులను ప్రభుత్వము కట్టడి చేయలేకపోవడం అధి కారుల నిర్లక్ష్య వైఖరి ఇటువంటి సంఘటనల్లో ప్రస్తు త కనబడుతోంది సంవత్సరం క్రితం ఏటూరు ఒడ్డున సంక్రాంతి సెలవుల్లో ఐదుగురు పిల్లలు మరణం ప్రభు త్వం కళ్లు తెరిపించలేదు నేడు చేతికి వచ్చినటువంటి యువత చదువుకుంటూ ఉద్యోగాలు చేసుకుంటూ స రదాగా సెలవులకు వచ్చి ఈరోజు స్వార్థపరుల ఇసక గుంటలకు బలవటం బాధాకరం తక్షణమే ప్రభుత్వం ఇటువంటి వాటి మీద దృష్టి పెట్టి నదీ గర్భంలో జరు గుతున్న దోపిడీని కట్టడి చేయాలని కాంట్రాక్టర్ల రూపం లో అడ్డు అదుపు లేకుండా క్యూబిక్ మీటర్ల రూపంలో ఇసుక దోపిడీ చేస్తున్న ఇసకాసురులను అరెస్టు చేసి వారి దగ్గర నుంచే కుటుంబానికి 50 ల క్షల రూపా య లు పరిహారాన్ని తక్షణమే బాధిత కు టుంబాలకు అం దించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్న ది ఇసుక మీద జరుగుతున్న తప్పులను ఇకనైనా స రిదిద్ది మునేరు కృష్ణ పరివాహ ప్రాంతాలలో రక్షణ క వచాలు ఏర్పాటు చేయాలని బిజెపి డిమాండ్ చేస్తు న్నదన్నారు.

# ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు సదస్సును జయప్రదం చేయండి




పల్నాడు జిల్లా .. నరసరావుపేట. నవంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 27 28 తేదీల్లో విజయవాడ జింఖానా గ్రౌండ్లో జరిగే కార్యక్రమానికి కార్మికులు కర్షకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లు... కొ వెంరా వెంకట్రావు కాసా రాంబాబు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎన్జీవో హోంలో పల్నాడు జిల్లా ప్రధమ మహాసభల్లో కామ్రేడ్ సి హెచ్ ఎల్ కాంతారావు ప్రాంగణంలో ఘనంగా జరిగాయని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక అరండల్ పేట ఏఐటియుసి కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గం పైన అనుసరిస్తున్న దాడులను తిప్పి కొట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పని గంటలు పెంచి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లుగా చేసి కార్మికులను సమస్యల్లోకి నెట్టివేశారని మండిపడ్డారు. కార్మికుల పని భద్రత, కార్మికులను అవుట్సోర్సింగ్ గా చేయాలని, అదే విధంగా 8 గంటల పని విధానం కాపాడుకోవడానికి ఏఐటీయూసీ ఇతర కార్మిక సంఘాలు పోరాటానికి సిద్ధమవుతున్నాయని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల్లో చీలికలు తేవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి రాగానే ఓ పి ఎస్ తీసుకొస్తానని చెప్పి వైపిఎస్ తెచ్చారని విమర్శించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతన బోర్డులు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు లేవన్నారు. సమ్మె హక్కుల మీద కూడా దాడులు చేయడం దారుణం అన్నారు. కేంద్రం మూడు వ్యతిరేక వ్యవసాయ చట్టాలు తెచ్చి రైతుల ఆందోళన చేయడంతో ఆ చట్టాలను రద్దు చేసిందన్నారు. విద్యుత్ చట్టాన్ని తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అంతే కాకుండా ఏ ఐ టి యు సి భారతదేశంలోని ప్రధమ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న కార్మిక సంస్థ అని కొనియాడారు. నిజాయితీగా కార్మికులకు హక్కుల కోసం పోరాడిన బలీయమైన కార్మిక శక్తి అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో జగన్ తో పాటు అనేక ప్రాంతీయ పార్టీలు ప్రభుత్వాలు వచ్చాక కార్మికుల కర్షకుల హక్కుల్ని హరించి కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. నరేంద్ర మోడీకి కార్మిక కర్షిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 27.28వ తేదీల్లో విజయవాడ జింఖానా గ్రౌండ్లో దీక్షలను జయప్రదం చేయాలని వారు అన్నారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏఐటీయుసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు బూదాల శ్రీనివాసరావు అధ్యక్షుడిగా కొమర వెంకటరావు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాసా రాంబాబు ఎన్నుకోగా 57 మందితో కౌన్సిల్, 19 మందితో కార్యవర్గం, 17 మందితో ఆఫీస్ బేరర్స్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు వేముల వెంకట్ రెడ్డి ..పచ్చ గారెలు ఏసు పేలురీ రామారావు జే హెల్దా ఉప్పలపాటి రంగయ్య కంబాల శ్రీనివాసరావు... సహాయ కార్యదర్శిలుగా జిటి రావు ఎల్ శాంతి మిద్ది పోగు బాబురావు కాసా సాంబయ్య యాల్ల పున్నారావు వైదన వెంకట్ కోశాధికారిగా దాసరి వరహాలు మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది తీర్మానాలు1 స్కీం వర్కర్లకు జీతాలు వెంటనే పెంచాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని 2 పెండింగ్లో ఉన్న భవన్ నిర్మాణ కార్మికుల 32 వేల క్లైమేట్స్ ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని 3 పల్నాడు జిల్లాలో పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానికులకే 65% ఉద్యోగాలు కేటాయించాలని 4విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని 5 కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలని..6 ప్రావిడెంట్ ఫండ్ ఆఫీసును పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఏర్పాటు చేయాలని 7అమరావతి రాజధానిగా కొనసాగాలని.8 ఉద్యోగస్తులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని తదితర డిమాండ్లతో ఈ మహాసభలో తీర్మానాల్ని ఆమోదించడం జరిగింది .

## జగనన్న ఎందుకు మళ్లీ సీఎం కావాలి కార్యక్రమం



ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల : జగనన్న ఎందుకు మళ్లీ సీఎం కావాలి అనే ప్రోగ్రాం లో పోరుమామిళ్ల మండలం సిద్ధారం గ్రామంలో వైఎస్ సర్పంచ్ సచివాల కన్వీనర్ అంబవరం రమణారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది ప్రతి ఇంటికి జగనన్న నవరత్నాల భాగంగా అంతో ఇంతే రద్దుచేయకరం జరిగిందని 2024 లో మళ్లీ సీఎం జగన్ అయ్యేందుకు ప్రతి ఒక్క కార్యకర్త విచ్చేయాలని వైసీపీ నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు సచివాలయ గృహ సారధులు వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి జగనే సీఎం చేద్దామని నినాదాలు ప్రచారం నిర్వహించారు

## బాలల దినోత్సవ సందర్భంగా ముందస్తు ఆటల పోటీలు..



ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల :కడప జిల్లా కాశి నాయన మండలంలోనివరికుంట్ల విచారణలోని ఫాదర్ జయరాజ్ ఆధ్వర్యంలో బాలాయపల్లి వరి కుంట్ల ఎగువ వరికుంట్ల దిగువ నాయనపల్లి ఆకుల నారాయణపల్లె మిగతా గ్రామాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఆటలు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ జయరాజు మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు అనే జవహర్లాల్ నెహ్రూ మాట్లాడిన పలుకులను మరొకసారి పిల్లలకు జ్ఞాపకం చేశారు. చిన్నపిల్లలలో భగవంతుడు ఉంటాడనే సంకల్పంతో వారికి ఆధ్యాత్మిక విలువల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముళ్లపాటి ప్రసాద్ మరియు ఆ గ్రామ ఉపదేశి తిరి వీధి ప్రసాద్ మరియు అశోక్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

## వన్ టౌన్ ఎస్ఐ గా హనుమంతరావు



భీమవరం, నవంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం వన్ టౌన్ ఎస్ఐ గా హనుమంతరావు సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసును ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజలకు విశిష్ట సేవలు అందించి, ఫ్రెండ్లీ పోలీసుగా వ్యవహరించాలని అప్పుడే ప్రజల్లోనూ, ప్రభుత్వంలోనూ మంచి పేరు ఉంటుందని సూచించారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ముదునూరి పరామర్శ



నరసాపురం, నవంబరు 13 (ప్రజాపాలన ప్రతినిధి) : అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటా మని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు బరోసా ఇచ్చారు. పట్టణంలోని రెండవ వార్డు పొన్నపల్లిలో ఇటీవల ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కు గురై తాటాకుఇల్లు దగ్ధమై నిరాశ్రయులైన బస్వాని రాంబాబు, బస్వాని రాముడు, బస్వాని వెంకటేశ్వర్లు, బస్వాని లక్ష్మి, కుటుంబాలను సోమవారం ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పరామర్శించారు. ప్రమాదానికి కారణమైన వివరాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకుని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని అధైర్య పడవద్దని బాధితులకు భరోసా ఇచ్చారు. అగ్ని ప్రమాదం కారణంగా ఒకే ఇంటి పేరుకి చెందిన బాధితులు అన్నదమ్ముల నాలుగు కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలారని ఆస్తి నష్టం మూడు లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఇంటిలో మొత్తం సామాగ్రి అగ్నికి ఆహుతి అయ్యాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులకు తక్షణ సాయం కింద ప్రభుత్వ పరంగా ఏమి రావాలో బాధితులకు వెంటనే అందేలా చూడాలని అధికారులను చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆదేశించారు. ఇప్పటికే కుటుంబానికి 25 కేజీల బియ్యం చొప్పున అందించామని మంగళవారం ఒక్కో కుటుంబానికి ఐదువేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తహాశీల్దారు ఎస్.ఎం ఫాజిల్ తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ నుండి వంట సామగ్రి సమకూర్చనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, మున్సిపల్ కమిషనరు డా.కె వెంకటేశ్వరరావు, వీఆర్వో నిప్పులేటి ప్రభాకరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పచ్చ రఘునాధరావు 8వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం

సత్తెనపల్లి ప్రజాపాలన :.సత్తనపల్లి పట్టణంలోని మాతృశ్రీ మల్లమాంబ వృద్ధాశ్రమంలో సత్తనపల్లి మండలం కంకణాలపల్లి గ్రామానికి చెందిన .పచ్చ రఘునాధరావు 8వ వర్ధంతి సందర్భంగా పచ్చ శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్. మాట్లాడుతూ పేదలకు .వృద్ధులకు. అనాధలకు వికలాంగులకు పలు సందర్భాల్లో. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో.పచ్చ శ్రీనివాసరావు.... మనవరాలు పచ్చ వినీత..వృద్ధాశ్రమ నిర్వాహకులు ఏ. ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## కీసర మునేటిలో ఈతకు వెళ్లిన ఐదుగురు గల్లంతు ముగ్గురు మృతి, ఇద్దరు పరిస్థితి విషమం

నందిగామ నవంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి కీసర మునేటి దగ్గర అంబారుపేటకు చెందిన ఐదుగురు వ్య క్తులు ఈత కొడదామని వెళ్లినటువంటి వారు ప్రమా దవశాత్తుమునిగి ముగ్గురు చనిపోగా ఇద్దరు పరిస్థితి విషమంగా ఉందని సమాచారం వారిని హుటా హు టిన నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన అ నంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మో హన్ రావుఅపస్మారక స్థితిలో ఉన్న వారికి ప్రాథమిక వైద్య చికిత్సలు అందించిమెరుగైన వైద్యం కోసం అం బులెన్స్ లో విజయవాడకు తరలించారు.

## దుష్ట శిక్షణ, శిష్ఠ రక్షణకు ప్రతీక దీపావళి

### శ్రీ సాయి వసుధ ట్రస్ట్ చైర్మన్ సౌదరి వెంకటసుబ్బారెడ్డి,



బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి :దుష్ట శిక్షణ శిష్ఠ రక్షణకు ప్రతీకగా దీపావళి నిలిస్తుందని సౌదరి వెంకటసుబ్బారెడ్డి అన్నారు, ఆదివారం మండల పరిధిలోని శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి సన్నిధిలో దీపావళిని పురస్కరించుకొని వేకువ జాము నుండే అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మవారికి నూతన వస్త్రాలను సమర్పించడంతోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు. హోమాల ను కాశినాయన మండలం పిచ్చి కుంట్ల గ్రామానికి చెందిన బి రామచంద్రారెడ్డి దంపతులు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సౌదరి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ జ్ఞానానికి, ఆనందానికి , వికాసానికి, విజయాలకు ప్రతిరూపం దీపావళి అని.జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తిల శోభావాళి అని, ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఈ దీపావళి అని ఆయన తెలిపారు. దీపావళి అంటే దీపాల వరుస,ఈ దీపావళి ఆంధ్రప్రదేశ్ కు విజయాల వరుస కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ సకల శుభాలు, శాంతి సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలు అందాలని,ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని , అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞానపు వెలుగులు, ఆనంద దివ్వెలు వెలగాలని ఆకాంక్షించారు.మన బద్వేలు నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి వసుధ ట్రస్ట్ లీగల్ అడ్వకేట్ కృష్ణ, సౌదరి సుధాకర్ రెడ్డి, కడప రవికుమార్, ఆవుల కృష్ణ కిషోర్ తో పాటు మేనేజర్ ఆరిఫ్ భాషా పలువురు భక్తులు పాల్గొన్నారు,

## లారీ బోల్తా పడి ఒకరు మృతి.. ముగ్గురికి గాయాలు



రాజుపాలెం- ప్రజాపాలన ప్రతినిధి: పల్నాడు జిల్లా, రాజుపాలెం మండలం పెద్ద నెమలిపురి గ్రామం పోలేరమ్మ గుడి వద్ద ఉదయం సుమారు 8 గంటల సమయంలో అద్దంకి నార్కెట్పల్లి రహదారిలో లారీ బోల్తా పడిన దుర్ఘటనలో ఒకరు మృతి, ముగ్గురికి గాయాలయ్యాయి, క్షేత్రగతులను నరసరావుపేటలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించినారు.ఎపి 03టిజే 0173నెంబర్ గల టర్బో మిక్సర్ టర్నింగ్లో అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ మృతి చెందారు. ఇదే సమయంలో వ్యవసాయ కూలీ పనుల కోసం ఆటో ఉన్నలో సమయంలో బత్తుల అంకమ్మ, వల్లపు వెంకటేశ్వర్లు, దూదేకుల శ్రీను భాష లారీ ఆటోకు తగలడంతో గాయాలు పాలయ్యారు. ఒక మహిళకు కాలు విరిగినట్టు తెలుస్తుంది, ఈ ప్రమాదంపై రాజుపాలెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## నేడు ఆరోగ్యమాత ప్రతిష్టోత్సవం



ప్రజాపాలన ప్రతినిధి బద్వేల్ : బద్వేల్ నవంబర్ 13, మండల పరిధిలోని ఎల్లుగారి పల్లెలో నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు ఆరోగ్యమాత ప్రతిష్ట ఉత్సవాలు జరుగుతాయని ఎల్లుగారి పల్లె స్థానిక గ్రామానికి చెందిన ఫాదర్ సల్లా మనోహర్, వీరప్పల్లి విచారణ గురువు టి రమేష్ తెలిపారు. ఆరోగ్యమాత గా కొలువుతీరిన పరిశుద్ధ కన్య మరియమ్మ అనారోగ్యాన్ని సమస్త కష్టాలను పారద్రోలి ఆరోగ్యాలను, వరాలతో పాటు సకల ఐశ్వర్యాలను సమృద్ధిఐన దీవెనలు అందిస్తుందని వారు అన్నారు, ప్రతి ఒక్కరూ కులాలకు మతాలకు అతీతంగా తల్లి చెంతకు చేరి నిండు మనసుతో ప్రార్థించి తల్లి మేలులను పొందాలన్నారు.ఆరోగ్యమాత స్వరూపాన్ని, మంటపాన్ని కడప మేత్రాసన అపోస్తులికా పాలన అధికారి రెవ బిషప్ డాక్టర్ గాలి బాలి ప్రతిష్టిస్తారని తెలిపారు. అనంతరం దివ్యబలి పూజను బిషప్ గాలిబాలి జిల్లాలోని గురువులతో కలిసి నిర్వహిస్తారని, హైదరాబాద్ కు చెందిన ఈవిడ సాంస్కృతిక బృందం ఆధ్వర్యంలో మనసుకు ఆనందం, ఉత్సాహం కలిగించే ఆధ్యాత్మిక క్రైస్తవ భక్తి పాటల కచేరి నిర్వహించబడుతుందన్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవానికి నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, జిల్లాలోని కతోలిక గురువులు అమ్మ గార్లు వివిధ సంఘాల ప్రతినిధులు పెద్దలు హాజరవుతారని చెప్పారు. పూజ అనంతరం విశ్వాసులకు ప్రేమ విందు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.

## ఆర్చరీ విజేతకు ఎమ్మెల్యే గ్రంధి అభినందనలు



భీమవరం, నవంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణానికి చెందిన విశ్వకవి స్కూల్ విద్యార్థి ఎం సుహాస్ డెహ్రాడూన్ లో జరిగిన ఆర్చరీ పోటీలలో ఆల్ఇండియా ఫస్ట్ సాధించడంతో పాటు పాల్గొన్న 3 క్యాటగిరీలలో 3 గోల్డ్ మెడల్స్ సాధించడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని ఆయన అభినందించారు. విశ్వకవి స్కూలు డెరెక్టర్ పొట్లూరి రఘుబాబు మాట్లాడుతూ విశ్వకవి స్టేట్ స్కూల్ విద్యార్థిని గుంజన్ శర్మ 9వ తరగతి క్లాస్ నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ పోటీలలో పశ్చిమగోదావరి జిల్లాలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిందని తెలిపారు. తమ స్కూలుకు చెందిన విద్యార్థులు చదువు లోనే కాకుండా అన్ని రంగాలలోను ముందుంటారని నిరూపించారని అన్నారు. ఈ సందర్భంగా సుహాస్ కు 50 వేల నగదును, శర్మకు రూ పదివేల రూపాయల నగదు బహుమతులను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూజిత, ప్రధాన ఉపాధ్యాయులు రఘురాం, ఇంచార్జి ప్రశాంతి, ప్రాజెక్ట్ గైడ్ ప్రకాష్, ఆర్చరీ కోచ్ సాహిత్, విద్యార్థులకు, తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు డైరెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజారక్షణ బేరి పోస్టర్ విడుదల చేసిన సిపిఎం పార్టీ నాయకులు



నందిగామ నవంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధిసిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 15 న ప్రజా రక్షణ భేరి స భ జయప్రదం చేయాలని నందిగామ మండలం కమ్మ వారిపాలెం గ్రామం సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారుఈ సభకు సిపిఎం పార్టీ సభ్యులు ,సానుభూతిపరులు రైతులు ,కార్మికులు, ఉ ద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నందిగామ కా ర్యదర్శి కె.గోపాల్ ,కమ్మవారిపాలెం శాఖ కార్యదర్శి క ట్టేకల సురేష్, బుగ్గినేని భాస్కరరావు, లోకేశం ,కటార పు రాయప్ప ,చంద్ర సుబ్బారావు తదితరులు పాల్గొ న్నారు



# అల్ట్రా స్టైలిష్ అండ్ మోడ్రన్ లుక్ లో ఎన్టీఆర్ ?




ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో 'దేవర' సినిమా రెండు భాగాలుగా రాబోతున్న సంగతి తెలిసిందే. తాజాగా దేవర రెండో భాగం నుంచి ఓ రూమర్ వినిపిస్తోంది. సెకండ్ పార్ట్ లో ఎన్టీఆర్ అల్ట్రా స్టైలిష్ అండ్ మోడ్రన్ లుక్ లో కనిపిస్తాడని.. తారక్ హెయిర్ స్టైల్ కూడా పూర్తిగా కొత్తగా ఉంటుందని తెలుస్తోంది. దేవర 1 లో ఎన్టీఆర్ పూర్తిగా రఫ్ లుక్ లో కనిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ సినిమా ఫస్ట్ పార్ట్ లో ఇప్పటికే జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. దేవర మొదటి పార్ట్ ను దాదాపు రూ.300 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్నారట. ఎంతైనా కొరటాల ఈ దేవర కథ కోసం చాలా నెలలు కసరత్తులు చేశాడు. మరి కథలో కొరటాల శివ ఎలాంటి ఎలిమెంట్స్ రాశాడో చూడాలి. ఇక ఎన్టీఆర్ కొరటాల శివ కలయికలో ఈ సినిమా వస్తుండే సరికి, ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే ఎన్టీఆర్ కొరటాల కాంబినేషన్ లో గతంలో వచ్చిన 'జనతా గ్యారేజ్' పెద్ద హిట్ కావడంతో ఈ సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి.

# 'గుంటూరు కారం' క్లైమాక్స్ కోసం మహేష్ రెడీ ?




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఐతే, ఈ మూవీ అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా తాజాగా ఈ చిత్ర యూనిట్ క్లైమాక్స్ షూట్ కి సన్నాహాలు చేసుకుంటోంది. 5 కోట్ల రూపాయల భారీ సెట్‌లో గుంటూరు కారం క్లైమాక్స్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తారట. మహేష్ కోసం పీటర్ హెయిన్ విభిన్నమైన యాక్షన్ బ్లాక్‌ని డిజైన్ చేసారట. మహేష్ అభిమానులకు ఈ యాక్షన్ సీక్వెన్స్ కనుల విందుగా ఉంటుందని టాక్. ఇక ఈ సినిమాలో మహేష్ బాబు చాలా ఇంటెన్స్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నాడు. కాగా ఈ సినిమా షూటింగ్ మొత్తాన్ని డిసెంబర్ మొదటివారంలో కానీ, రెండో వారంలో కానీ పూర్తి చేస్తారు. షూటింగ్ తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా సమాంతరంగా సాగుతున్నాయి. ఈ చిత్రం సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 12, 2024న రిలీజ్ కానుంది. కాగా గుంటూరు మిర్చి యాడ్ నేపథ్యంలో ఈ సినిమా నడుస్తోంది. ముఖ్యంగా మహేష్ బాడీ లాంగ్వేజ్ కి సరిపడే సరికొత్త స్టోరీతో త్రివిక్రమ్ ఈ సినిమా కథని ప్లాన్ చేశాడట. హారిక %aa% హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# చిరు 'గాడ్‌ఫాదర్ -2' చేస్తారా?



మలయాళంలో బ్లాక్ బస్టర్ విజయం సాధించిన 'లూసిఫర్' చిత్రాన్ని తెలుగులో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా 'గాడ్ ఫాదర్' పేరుతో రీమేక్ చేసిన సంగతి తెలిసిందే. మోహన్ లాల్ కథానాయకుడిగా నటించిన లూసీఫర్ ఘనవిజయం సాధించినా కానీ, ఇక్కడ 'గాడ్ ఫాదర్' ఆశించిన ఫలితాన్నివ్వలేదు. ఈ సినిమా ఒరిజినల్ ఫ్లేవర్ మిస్ కాకుండా తెలుగులో రీమేక్ చేసినా పెద్దగా ఆడలేదు. ఇక లూసీఫర్ సీక్వెల్ ని దర్శకనటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఇటీవల ప్రకటించారు. మోహన్ లాల్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ని విడుదల చేయగా అద్భుత స్పందన వచ్చింది. మరోసారి లాల్ సినలైన డాన్ పాత్రలో కనిపించనున్నారని పోస్టర్ వెల్లడించింది. లూసీఫర్ కథాంశం ఆసక్తికరం. స్వదేశంలో ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నించే సవతి సోదరి పాత్ర.. విదేశాల్లో డాన్ పాత్ర (మోహన్ లాల్) పార్ట్ 1లో ఎంతో క్యూరియాసిటీని కలిగిస్తాయి. ఇప్పుడు అవే పాత్రలకు కొనసాగింపుతో ఎల్2 ఎంపూరన్ ని పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో అతడు అతిథి పాత్రలో నటించే వీలుంది. ఈ చిత్రాన్ని తెలుగులో మెగాస్టార్ చిరంజీవి రీమేక్ చేస్తారా? అంటూ అభిమానుల్లో చర్చ సాగుతోంది. అయితే లూసీఫర్ సీక్వెల్ గా వస్తున్న 'ఎల్ 2 ఎంపూరన్' రీమేక్ రైట్స్ ని నిర్మాతలువేరొకరికి ముట్టజెబుతారా లేదా? అనేదానిపై క్లారిటీ లేదు. ఇక 'ఎల్ 2 ఎంపూరన్'చిత్రాన్ని మలయాళంతో పాటు తెలుగు-తమిళం-హిందీలోను రిలీజ్ చేస్తున్నామని మేకర్స్ ప్రకటించారు. అంటే ఇది పాన్ ఇండియన్ సినిమా కాబట్టి దీనికి రీమేక్ పని చేయదని కూడా భావించాల్సి ఉంటుంది. అయినా రీమేక్ లతో ఆశించినదేదీ జరగడం లేదు గనుక చిరు కూడా ఎంపూరన్ విషయంలో సాహసాలు చేయరనే భావిస్తున్నారు.

# సలార్ లో అవి రెండే రెండు..



పాన్ ఇండియా బిగ్గెస్ట్ మూవీ సలార్ డిసెంబర్ 22వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హై వోల్టేజ్ యాక్షన్ మూవీ గా తెరపైకి రాబోతున్న ఈ సినిమా తప్పకుండా ఫ్యాన్స్ లో అంచనాలను అందుకుంటుంది అని చిత్ర యూనిట్ ఎంతో నమ్మకంతో ఉంది. ఇప్పటికే ప్రమోషన్స్ విషయంలో చాలా ఆలస్యం చేసిన చిత్ర యూనిట్ ఇప్పుడు మాత్రం అసలు ఆలస్యం చేయకుండా రెగ్యులర్ గా అప్డేట్స్ ఇవ్వడానికి సిద్ధమయ్యింది. మొన్నటి వరకు సినిమా అసలు ఇప్పుడైనా అనుకున్న సమయానికి వస్తుందా లేదా అనుమానాలు చాలానే కలిగించారు. అసలైతే సెప్టెంబర్ నెలలో విడుదల చేయాలని అనుకున్నారు. కానీ కొన్ని పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యం కావడంతో డిసెంబర్ కు షిఫ్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇక డిసెంబర్ 1వ తేదీన సినిమా ట్రైలర్ కూడా విడుదల చేయబోతున్నారు. ఇక ఈ సినిమాలో రెండే పాటలు ఉన్నాయి అనే విషయంలో కూడా అనేక రకాల గాసిప్స్ వస్తున్నాయి. ముఖ్యంగా ఒక ఐటెం సాంగ్ ఉండబోతుంది అని ఇదివరకే ఒక క్లారిటీ వచ్చింది. అయితే ఇది మొదట ప్లానింగ్ లో లేదు. కానీ సినిమాకు హైప్ పెంచడం కోసం దర్శకుడు మళ్ళీ ఫ్రెష్ గా ఒక ఐటెం సాంగ్ రెడీ చేయించినట్లు సమాచారం. సంగీత దర్శకుడు రవి బస్రూర్ ఎప్పటిలానే మళ్లీ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తోనే బిజీ అయినట్లు అనిపిస్తుంది. ఎందుకంటే ఎక్కువగా పాటలు లేవు. కేవలం రెండే రెండు పాటలు ఉంటాయట. గతంలో కేజీఎఫ్ లో కూడా ఎక్కువగా సాంగ్స్ తీసుకొని దర్శకుడు ఇప్పుడు సలార్ విషయంలో కూడా అదే ఫార్మాట్లో ముందుకు వెళుతున్నాడు. ఐటెం సాంగ్ తో పాటు మరొక సాంగ్ ఎలా ఉంటుంది అనేది ప్రమోషన్స్ మొదలైన తరువాత తెలుస్తుంది. ఇక ఐటెం సాంగ్ లో అయితే ప్రభాస్ ఉండడని సమాచారం. అంటే ప్రభాస్ ఐటెం సాంగ్ లో ఎలాంటి స్టెప్పులు వేయడు అని తెలుస్తోంది. ప్రభాస్ కూడా సాంగ్ షూటింగ్ జరుగుతున్నప్పుడు ఇండియాలో లేడు సర్జరీ కోసం విదేశాలకు వెళ్లిన విషయం తెలిసిందే. ఇక మొత్తానికి ఇటీవలహైదరాబాద్లో అడుగుపెట్టిన ప్రభాస్ రెగ్యులర్ ప్రమోషన్స్ కోసం సిద్ధమవుతున్నాడు. మరికొన్ని రోజుల్లో కేవలం సౌత్ లోనే కాకుండా నార్త్ లో కూడా ప్రభాస్ ప్రత్యేకంగా ప్రమోషన్స్ చేయబోతున్నాడు. ప్రభాస్తో పాటు దర్శకుడు అలాగే మరికొంతమంది నటీనటులు ఈ ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు.

# తండ్రి కాబోతున్న యంగ్ హీరో



యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ తండ్రి కాబోతున్నారని తెలుస్తోంది. ఇటీవల ఓ ఫ్యామిలీ ఫంక్షన్‌కు తన భార్య పల్లవి వర్మతో కలిసి నిఖిల్ వెళ్లగా, అక్కడ ఆమె బేబీ బంప్‌తో కనిపించారని టాక్. పైగా ఆ ఫొటోను అభిమానులు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఈ జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. కాగా హీరో నిఖిల్ డాక్టర్ పల్లవి వర్మను కరోనా సమయంలో శంషాబాద్ ప్రాంతంలోని ఓ ప్రైవేట్ గెస్ట్ హౌస్ లో పెళ్లి చేసుకున్నాడు. వీరి పెళ్లికి దగ్గిర బంధువులు మాత్రమే హాజరు అయ్యారు.ఇక ఓ కామన్ ఫ్రెండ్ ద్వారా పల్లవి నిఖిల్ కి పరిచయం అయ్యారు. అనంతరం రెండేళ్లకు పైగా వీరి మధ్య ప్రేమ ప్రయాణం సాగినట్లు సమాచారం. పల్లవి భీమవరం ప్రాంతానికి చెందిన అమ్మాయి. మొత్తానికి నిఖిల్ సిద్దార్థ తండ్రి కాబోతున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. నిఖిల్ ప్రస్తుతం స్వయంభూ సినిమాలో నటిస్తున్నారు. ఇది నిఖిల్ కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి.



# భైరవకోన విజువల్ ట్రీట్



సందీప్ కిషన్ హీరోగా వర్ష బొల్లమ్మ హీరోయిన్ గా రూపొందుతున్న చిత్రం 'ఊరు పేరు భైరవకోన'. ఈ సినిమాలో హాట్ బ్యూటీ కావ్య తప్పర్ కీలక పాత్రలో కనిపించబోతుంది. ఈ సినిమా తో ప్రముఖ దర్శకుడు వి ఐ ఆనంద్ తో సందీప్ కిషన్ రెండో సారి కలిసి పని చేస్తున్నాడు. రాజేష్ దండ తో కలిసి అనిల్ సుంకర ఈ సినిమాను నిర్మిస్తున్నారు. షూటింగ్ చివరి దశకు చేరుకున్న ఈ సినిమా నుంచి మేకింగ్ వీడియోను విడుదల చేయడం జరిగింది. చిత్ర యూనిట్ సభ్యులు దీపావళి సందర్భంగా ఊరు పేరు భైరవకోన కు సంబంధించిన విషయాలను పంచుకుంటూ తమ అనుభవాలను వీడియో లో తెలియజేశారు. సినిమా ఎక్కువ శాతం రాత్రి సమయంలో జరిగే సంఘటనలతో ఉంటుందని మేకర్స్ పేర్కొన్నారు. రాత్రి సన్నివేశాల కోసం లైటింగ్ విషయంలో ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకున్నట్లు గా దర్శకుడు మరియు సినిమాటోగ్రాఫర్ పేర్కొన్నారు. ఇదొక విజువల్ వండర్ గా ఉండబోతుంది అంటూ మేకర్స్ చాలా నమ్మకంగా ప్రేక్షకులకు హామీ ఇచ్చారు. ఈ సినిమా లో సందీప్ పాత్రతో పాటు అన్ని పాత్రలు కూడా ఆకట్టుకునే విధంగా ఉంటాయని అన్నారు. ప్రేక్షకులను ఫాంటసీ ప్రపంచానికి తీసుకు వెళ్లే విధంగా సినిమాలోని సన్నివేశాలు ఉంటాయి. కథ మరియు స్క్రీన్ ప్లే ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేయబోతున్నట్లుగా కూడా మేకర్స్ పేర్కొన్నారు. మొత్తానికి మేకింగ్ వీడియో చూస్తూ ఉంటే, టెక్నీషియన్స్ చెబుతూ ఉన్నది వింటూ ఉంటే కచ్చితంగా ఈ సినిమా విజువల్ ట్రీట్ ని ఇచ్చే విధంగా ఉంటుందేమో అనిపిస్తుందని ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.